# 25. అర్ధశాస్త్రం - పరిచయం

- నిత్య జీవితంలో మానవుడు ఎదుర్కొనే ఆర్థిక సమస్యలను, వాటి పరిష్కార మార్గాలను తెలిపే శాస్త్రమే అర్ధశాస్త్రం
- అర్ధశాస్త్రం ఒక సామాజిక శాస్త్రం.
- అర్ధశాస్త్రం పరిమితమైన వనరుల సహాయంతో అనంతమైన కోరికలను తీర్చుకోవడానికి మానవుడు చేసే నిరంతర కృషినే అధ్యయనం చేస్తుంది.
- అర్ధశాస్త్రం శాస్త్ర రూపుదాల్చి 200 సం॥ ల అయ్యింది.
- అర్ధశాస్త్రాన్ని 'సామాజిక శాస్త్రాల రాణి' గా అభివర్ణించింది -పాల్ శ్యామ్యూల్‌సన్.
- ECONOMICS అనే ఆంగ్ల పదం OIKO, NOMOS అనే రెండు గ్రీక్ పదాల నుండి వచ్చింది.
- అనగా గృహం అని, అనగా నిర్వహణా అని అర్ధం. "గృహ ఆర్థిక కార్యకలాపాల నిర్వమణలో నైపుణ్యం" అని ఈ పదాలకు అర్ధం.
- అర్ధశాస్త్రాన్ని మొట్టమొదట గృహ నిర్వహణా శాస్త్రంగా పేర్కొన్నది - అరిస్టాటిల్.
- 1776 సం॥ ఆడంస్మిత్ రచించిన "Wealth of Nations" (దేశాల సంపద) అనే గ్రంధం ప్రచురితమైన తరువాత అర్ధశాస్త్రం ఒక ప్రత్యేక శాస్త్రంగా రూపుదాల్చింది.
- అర్ధశాస్త్ర పితామహుడు - ఆడం స్మిత్.

## అర్ధశాస్త్రం - నిర్వచనాలు

**1. సంపద నిర్వచనం - ఆడంస్మిత్**

- సంపదను గురించి చర్చించే శాస్త్రమే అర్ధశాస్త్రం.

**2. శ్రేయస్సు నిర్వచనం :- మార్షల్**

- మానవుని శ్రేయస్సుకు ప్రధమ స్థానం, సంపదకు ద్వితీయ స్థానం ఇస్తూ చెప్పబడిన నిర్వచనం.

**3. కొరత నిర్వచనం : - లయొనల్ రాబిన్స్**

- మానవుని యొక్క అనంతమైన కోరికలకు, ప్రత్యామ్నాయ ప్రయోజనాలున్న పరిమితమైన సాధనాలకు మధ్య గల సంబంధం పట్ల మానవుని ప్రవర్తనా అధ్యయనమే అర్ధశాస్త్రం.

**4. వృద్ధి నిర్వచనం : - శామ్యూల్‌సన్.**

- సమయాన్ని పరిగణలోకి తీసుకుంటూ శామ్యూల్‌సన్ అర్ధశాస్త్రానికి కొత్త నిర్వచనాన్ని ఇచ్చాడు.

**5. సంక్షేమ అర్ధశాస్త్రం : - అమర్త్య కుమార్ సేన్.**

- అమర్త్యసేన్ 'సంక్షేమ అర్ధశాస్త్రానికి గానూ 1998 సం॥లో అర్ధశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందాడు.
- అర్ధశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన మొట్టమొదటి ఆసియా వాసి.
- అర్ధశాస్త్రంలో నోబెల్ బహుమతి 1969 నుండి ప్రధానం చేస్తున్నారు.

**2. అర్ధశాస్త్ర వర్గీకరణ : -**

- రగ్నార్ ఫ్రిష్ అనే ఆర్ధికవేత్త 1933లో అర్ధశాస్త్ర పరిధిని ఆధారంగా చేసుకొని అర్ధశాస్త్రాన్ని 2 భాగాలుగా

విభజించాడు. అవి 1. సూక్ష్మ అర్థశాస్త్రం 2. స్థూల అర్థశాస్త్రం

- అర్థశాస్త్రంలో మొదటి నోబెల్ బహుమతిని రగ్నార్ ఫ్రిష్ పొందాడు.

**సూక్ష్మ అర్థశాస్త్రం (Micro Economis)**

1. Micro అనే ఆంగ్ల పదం Mikras అనే గ్రీక్ పదం నుండి పుట్టింది. Mikras అనగా సూక్ష్మ / చిన్న అని అర్థం.
2. ఇది వైయుక్తిక యూనిట్లను గూర్చి అధ్యయనం చేస్తుంది.

   ఉదా : - ఒక వ్యక్తి ఆదాయం, ఒక కుటుంబ ఆదాయం
3. దీనికి గల మరొక పేరు - ధరల సిద్ధాంతం
4. దీనికి అధిక ప్రాముఖ్యతను ఇచ్చిన వ్యక్తి, సూక్ష్మ అర్థశాస్త్ర పితామహుడు - మార్షల్

**స్థూల అర్థశాస్త్రం (Macro Echonomics)**

1. Macro అనే ఆంగ్ల పదం Makras అనే గ్రీక్ పదం నుండి పుట్టింది. Makras అనగా పెద్ద / స్థూల అని అర్థం.
2. ఇది యూనిట్ల మొత్తాన్ని గురించి అధ్యయనం చేస్తుంది.

   **ఉదా :** - జాతీయాదాయ విశ్లేషణ
3. దీనికి గల మరొక పేరు - ఆదాయ ఉద్యోగితా సిద్ధాంతం
4. స్థూల అర్థశాస్త్ర పితామహుడు - జె.ఎమ్.కీన్స్

- ఆధునిక అర్థశాస్త్ర పితామహుడు - జె.ఎమ్.కీన్స్
- సూక్ష్మ అర్థశాస్త్రంలో ఒక వ్యక్తి ఎలా గరిష్ట సంతృప్తిని పొందుతాడో, ఒక సంస్థ ఎలా గరిష్ట లాభాలను ఆర్జిస్తుందో, ఒక వస్తువు ధర, ఒక సేవ ధర, ఒక ఉత్పత్తి కారకం ధర ఎలా నిర్ణయించబడుతుందో తెలుస్తుంది.
- స్థూల అర్థశాస్త్రంలో వైయుక్తిక ఆదాయం కాకుండా జాతీయాదాయాన్ని, వైయుక్తిక ధరలు కాకుండా సాధారణ ధరల స్థాయిని, వైయుక్తిక ఉత్పత్తులను కాకుండా జాతీయ ఉత్పత్తులను చర్చిస్తుంది.

**సూక్ష్మ అర్థశాస్త్ర అధ్యయనాంశాలు**

**1. వినియోగం : -**

వ్యక్తులు తమ యొక్క కోరికలను సంతృప్తిపరుచుకొనుటకు వస్తు సేవలను ఉపయోగించడాన్ని వినియోగం అంటారు.

- వస్తు సేవలను వినియోగించే వ్యక్తిని వినియోగదారుడు అంటారు.
- వినియోగానికి మూలం - మానవుని కోరికలు.

**2. ఉత్పత్తి : -**

ముడిపదార్థాలకు ప్రయోజనం చేకూర్చి అంతిమ వస్తువులుగా రూపుదిద్దే ప్రక్రియను ఉత్పత్తి అంటారు.

- వస్తువులను ఉత్పత్తి చేసే వ్యక్తిని ఉత్పత్తిదారుడు అంటారు.
- ఉత్పత్తికి ఆధారం వినియోగం.

- ఉత్పత్తికి దోహదపడే అంశాలను ఉత్పత్తి కారకాలని / ఉత్పాదకాలని / వనరులు అని అంటారు.

**ఉత్పత్తి కారకాలు : -**

1. భూమి 2. శ్రమ 3. మూలధనం 4. వ్యవస్థాపన 5. సాంకేతిక పరిజ్ఞానం

**3. వినిమయం :**

- వినిమయం అనేది వస్తువుల మార్పిడికి సంబంధించినది.
- వినిమయం మార్కెట్లో జరుగుతుంది.
- ఈ మార్పిడి అనేది వస్తువుకు బదులుగా వస్తువు కావచ్చు లేదా వస్తువు బదులుగా ద్రవ్యం కావచ్చు.

**4. పంపిణీ : -**

- పంపిణీ అనేది ఉత్పత్తి కారకాలకు సంబంధించినది.
- ఉత్పత్తి అయిన మొత్తం వస్తు సేవల విలువను వాటి ఉత్పత్తికి కారణమైన వివిధ ఉత్పత్తి కారకాల మధ్య ఎలా పంచబడుతుందో పంపిణీ వివరిస్తుంది.
- ఉత్పత్తి కారకాలు - ప్రతిఫలాలు :

  1. భూమి - భాటకం 2. శ్రమ - వేతనం 3. మూలధనం - వడ్డీ 4. వ్యవస్థాపన - లాభం
  5. సాంకేతిక పరిజ్ఞానం - రాయల్టీ

**అర్థశాస్త్రం - ప్రాథమిక భావనలు**

**వస్తువులు : -**

ప్రజల కోరికలను సంతృప్తిపరచగలిగే దృశ్యమైన పదార్థాలన్నింటిని వస్తువులుగా పరిగణించవచ్చు.

**లభ్యత**:- ఆధారంగా వస్తువులు 2 రకాలు.

1. ఉచిత వస్తువులు:- ప్రకృతి పరంగా ఉచితంగా సప్లయ్ చేయబడి, ధర లేనటువంటి వస్తువులు ఉచిత వస్తువులని అంటారు.
2. ఆర్థిక వస్తువులు:- డిమాండ్‌తో పోల్చినపుడు సప్లయ్ ఎప్పుడూ తక్కువగా ఉండి, ధర చెల్లించవలసిన వస్తువులను ఆర్థిక వస్తువులు అంటారు.

| ఉచిత వస్తువులు | ఆర్థిక వస్తువులు |
|---|---|
| 1. ప్రకృతిపరంగా లభిస్తాయి. | 1. మానవుడు తయారుచేసినవి. |
| 2. సప్లయ్ అనంతంగా ఉంటుంది. | 2. డిమాండ్‌తో పోల్చి చూసినపుడు వీటి సప్లయ్ ఎప్పుడూ తక్కువగా ఉంటుంది. |
| 3. వీటిని పొందటానికి ధరను చెల్లించనవసరం లేదు. | 3. వీటిని పొందటానికి ధరను చెల్లించాల్సి ఉంటుంది. |
| 4. ఉత్పత్తి వ్యయం ఉండదు. | 4. ఉత్పత్తి వ్యయం ఉంటుంది. |
| 5. జాతీయాదాయ గణనలో ఈ వస్తువులను లెక్కలోకి తీసుకోరు. | 5. ఈ వస్తువులను జాతీయాదాయంలో లెక్కిస్తారు. |
| 6. ఈ వస్తువులకు కేవలం ఉపయోగితా విలువ మాత్రమే ఉంటుంది. | 6. ఈ వస్తువులకు ఉపయోగితావిలువతో పాటు వినిమయ విలువ కూడా ఉంటుంది. |

**విలువ:-**

- ఒక వస్తువును స్వచ్ఛందంగా వినిమయం చేసినపుడు దానికి బదులుగా పొందగలిగే ఇతర వస్తువులనే వస్తువు యొక్క విలువ అని చెప్పవచ్చు.
- విలువ 2 రకాలు:-

  1. ఉపయోగితా విలువ (Value in use)

  2. వినిమయపు విలువ Value in Exchange)
- మానవుని కోరికను తీర్చగల శక్తిని 'ఉపయోగితా విలువ' అంటారు.
- వస్తువుకు గల కొనుగోలు శక్తిని 'వినిమయపు విలువ' అంటారు.
- ఉపయోగితా విలువ మాత్రమే ఉండి వినిమయ విలువ లేని వస్తువులను ఉచిత వస్తువులంటారు.
- ఉపయోగితా విలువ, వినిమయపు విలువ రెండూ వున్న వస్తువులను ఆర్థిక వస్తువులు అంటారు.

**ధర:-**

- వస్తువుల విలువను ద్రవ్యరూపంలో చెప్పినట్లయితే దానిని 'ధర' అంటారు.

ఉపయోగాన్ని బట్టి వస్తువులు 2 రకాలు

**1. వినియోగ వస్తువులు:-**

- మానవుల కోరికలను ప్రత్యక్షంగా తీర్చగలిగే వస్తువులను వినియోగ వస్తువలని అంటారు. ఉదా:- పాలు, పండ్లు, వస్త్రాలు.
- వినియోగ వస్తువులకు ప్రత్యక్ష డిమాండ్ ఉంటుంది.
- వినియోగ వస్తువులు 2 - రకాలు

  1. నశ్వర వస్తువులు (Perishable goods)
- ఒకసారి ఉపయోగంతో నశించేవి. ఉదా:- పాలు, చాక్లెట్లు, బిస్కెట్లు

  2. మన్నిక గల/అనశ్వర వస్తువులు (Durable goods)
- కొంతకాలం పాటు ఉపయోగంలో ఉండేవి. ఉదా:- గడియారం, కారు, టి.వి

**2. ఉత్పాదక వస్తువులు:- మూలధన వస్తువులు.**

- ఇతరవస్తువులు ఉత్పత్తిలో ఉపయోగపడుతూ మానవుని కోరక పరోక్షంగా తీర్చే వస్తువులను ఉత్పాదక వస్తువులు అంటారు.
- ఉత్పాదక వస్తువులు ఉత్పత్తి అయిన ఉత్పత్తి సాధనాలు.
- ఉత్పాదక వస్తువుకు ఉండే డిమాండ్ - పరోక్షడిమాండ్.
- ఉత్పాదక వస్తువులనే మూలధన వస్తువులంటారు. ఉదా:- యంత్రాలు, భవనాలు, మొ॥

**3. మాధ్యమిక వస్తువులు:-**

- పూర్తిగా తయారుకాకుండా ఇంకా తయారీలో ఉండి ఉత్పత్తి ప్రక్రియలో ఏదో ఒక దశలో ఉన్న వస్తువులను మాధ్యమిక వస్తువులంటారు. ఉదా:- సిమెంట్, ఇటుకలు, ఉక్కు మొ॥

- ఈ వస్తువులు ముడి పదార్థాలు కావు, అంతిమ వస్తువులు కూడా కాదు

వస్తువుల ఉనికిని ఆధారంగా వస్తువులు 2-రకాలు

1. పబ్లిక్ వస్తువులు/ ప్రభుత్వ వస్తువులు/సార్వజనీన వస్తువు

2. ప్రైవేటు వస్తువులు.

**1. పబ్లిక్ వస్తువులు:-**

- ప్రభుత్వం చేత సమకూర్చబడి సంఘంలోని వ్యక్తులందరూ ఉపయోగించుకోవడానికి అందుబాటులో ఉండే వస్తువులను పబ్లిక్ వస్తువులు అంటారు.
- ఈ వస్తువుల ముఖ్య లక్షణం ఏమిటంటే వీటిని ఎంతమంది ఉపయోగించుకున్నను వీటి పరిమాణం తగ్గదు మరియు వీటి ఉపయోగంలో ఆటంకం కలగదు.

  ఉదా:- వీధి దీపాలు, ఉద్యానవనాలు, రోడ్లు, దేశ రక్షణ దళాలు.
- స్వచ్ఛమైన పబ్లిక్ వస్తువు - 'దేశరక్షణ దళాలు' మాత్రమే.
- ప్రభుత్వం సమకూర్చే అన్ని వస్తువులు పబ్లిక్ వస్తువులు కావు.

  ఉదా:- రైల్వేలు.

**2. ప్రైవేటు వస్తువులు:-**

- ధర చెల్లించి కొనే ప్రతి ఆర్థిక వస్తువును ప్రైవేటు వస్తువు అంటారు. ఉదా:- టి.వి. కార్లు మొ॥
- ప్రైవేటు వస్తువులపై అవి కొన్న వారికి మాత్రమే యాజమాన్య హక్కులుంటాయి.

**ప్రయోజనం:-**

- ఒక వస్తువుకు గల మానవుని కోరికను తీర్చగల శక్తినే ప్రయోజనం అంటారు.
- ప్రయోజనం అనేది ఒక మానసిక భావన.
- ప్రయోజనాన్ని వినియోగదారుడు మాత్రమే నిర్ధారించగలడు.
- ఒక వస్తువు వల్ల మానవునికి కలిగిన సంతృప్తికి ప్రయోజనం అంటారు.
- ప్రయోజనం అనే భావనను 4 - రకాలుగా చెప్పవచ్చును.

**1. రూప/ఆకార ప్రయోజనం:-**

- ఏదైనా ఒక వస్తువు ఒక ప్రత్యేకమైన రూపంలో గాని ఆకారంలో గానీ ఉన్నప్పుడు మాత్రమే దానికి ప్రయోజనం కల్గుతుంది. ఉదా:- చెక్క-కుర్చీ జనపనార-సంచి

**2. స్థాన ప్రయోజనం/స్థల ప్రయోజనం :-**

- వస్తువులకు కొన్ని ప్రత్యేకమైన ప్రదేశాలలో అధిక ప్రయోజనం ఉంటుంది.
- నదీ తీరంలోని ఇసుకను పట్టణ ప్రాంతాలకు తరలిస్తే అధిక ప్రయోజనం ఉంటుంది.

**3. కాల ప్రయోజనం:-**

- వ్యాపారస్తులు పంటలు చేతికి వచ్చిన కాలంలో వాటిని కొనుగోలు చేసి, నిల్వ వుంచి వాటిని సం॥పాడవునా అమ్మటం వల్ల వారికి కాల ప్రయోజనం చేకూరుతుంది.

**4. సేవా ప్రయోజనం:-**

- సేవలు కూడా మానవుల అవసరాలను కోరికలను తీరుస్తాయి. ఉదా:- వైద్యుల సేవ, ఉపాధ్యాయుల సేవ.

**మానవుని కోరికలు**

- కోరిక అంటే ఒక మానసికమైన అనుభూతి.
- మానవుని కోరికలు ఆర్థిక కార్యకలాపాల అభివృద్ధికి దోహదం చేస్తాయి.
- అర్థశాస్త్ర అధ్యయనానికి మూలం - కోరికలు.
- మానవుని కోరికలను తీర్చే వస్తువులను 3 రకాలుగా వర్గీకరించవచ్చు. అవి.

 1. అవసరాలు:- ఉదా:- ఆహారం, దుస్తులు, గృహము.

 2. సౌకర్యాలు:- ఉదా:- ఫ్యాన్, మోటార్ సైకిల్, టి.వి. మొ॥

 3. విలాసాలు :- ఉదా:- కార్లు, ఎ.సి.లు, విమానయానం మొ॥ని.

- కాలాన్ని బట్టీ, వ్యక్తులను బట్టీ విలాసాలు సౌకర్యాలుగా, సౌకర్యాలు అవసరాలుగా మారతాయి.

 ఉదా:- టెలిఫోన్ ఒకపుడు విలాస వస్తువు, కొంతకాలానికి సౌకర్య వస్తువు ప్రస్తుతం అవసర వస్తువు.

 ఉదా:- పోస్ట్ మాన్‌కు సైకిల్ అవసర వస్తువు.

 పోస్ట్‌మాన్‌కు కారు విలాస వస్తువు.

 ఒక డాక్టర్‌కు కారు అవసర వస్తువు.

**కోరికలు - లక్షణాలు**

1. మానవ కోరికలు అపరిమితాలు, అనంతాలు.
2. ఒక కోరికను ఒకసారి పూర్తిగా సంతృప్తి పరచవచ్చు.
3. కోరికలు పరస్పరం పోటీపడతాయి.
4. ప్రత్యామ్నాయలైన కోరికలు
5. కోరికలు అలవాటుగా మారతాయి.
6. కోరికల తీవ్రతలో తేడా ఉంటుంది.

**ఆర్థిక ప్రతినిధులు/ఆర్థిక ఏజెంట్లు**

- ఆర్థిక కార్యకాలాపాలను నిర్వహించే వారిని ఆర్థిక ప్రతినిధులు అంటారు.
- ఆర్థిక ప్రతినిధులను 4 రకాలుగా వర్గీకరించవచ్చు. అవి:-

 1. ఉత్పత్తి దారుడు

 2. వినియోగదారుడు

 3. ప్రభుత్వం

 4. వర్తకులు

**1. ఉత్పత్తి దారులు:-**

- ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొని ఉత్పత్తి ప్రక్రియను నిర్వహించు వారినే ఉత్పత్తిదారులు అంటారు.
- వస్తువులు ప్రత్యక్ష వినియోగానికి ఉపయోగపడేవి కావచ్చు లేదా పరోక్ష వినియోగానికి ఉపయోగపడేవిగా వుండవచ్చు.

 ఉదా:- 'బియ్యం' ప్రత్యక్ష వినియోగానికి ఉపయోగపడే వస్తువు.

'వరిధాన్యం' పరోక్ష వినియోగానికి ఉపయోగపడే వస్తువు.

**2. వినియోగదారులు:-**

- ఏదైనా ఒక వస్తువును గానీ సేవలు గానీ ఉపయోగించుకునే ప్రతివ్యక్తిని వినియోగదారుడు అంటారు.
- వినియోగదారుడు లేకుంటే ఉత్పత్తి ఉండదు. ఎందుకంటే ఉత్పత్తికి ఆధారం వినియోగం.
- వినియోగదారులందరూ ఉత్పత్తి దారులు కాకపోవచ్చు. కానీ ఉత్పత్తిదారులందరూ వినియోగదారులే.

**3. ప్రభుత్వం:-**

- రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల పరిధికి లోబడి నియమాలు, చట్టాలను రూపొందించే ప్రజలకు మార్గదర్శకాన్ని చేకూర్చే వ్యవస్థే ప్రభుత్వం.
- ప్రభుత్వం కూడా ఆర్థిక కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

  ఉదా:- దేశ రక్షణ,ం శాంతి భద్రతలు కాపాడటం, పరిపాలనా సేవలు, రోడ్లు, విద్యుచ్ఛక్తి మొ॥

**4. వర్తకులు:-**

- ఉత్పత్తి దారుడు ఉత్పత్తి చేసిన వస్తువులను వినియోగదారులకు అందించేవారిని వర్తకులు అంటారు.
- వర్తకులు 2 రకాలు:-

  1. టోకు వర్తకులు 2. చిల్లర వర్తకులు
- ఉత్పత్తిదారుల నుండి పెద్ద మొత్తంలో వస్తువసేవలను కొని చిల్లర వర్తకులకు అమ్మేవారినే టోకు వర్తకులు అంటారు. టోకు వర్తకులు నిర్ణయించిన ధరను "టోకు ధర" అంటారు.
- టోకు వర్తకుల నుండి వస్తుసేవలను కొని వినియోగదారులకు అమ్మేవారినే చిల్లర వర్తకులు అంటారు. చిల్లర వర్తకులు నిర్ణయించు ధరను "చిల్లర ధర" అంటారు.
- టోకు ధర, చిల్లర ధర కంటే తక్కువగా వుంటుంది.
- వినియోగదారులు చెల్లించే ధర - చిల్లర ధర.
- ఉత్పత్తిదారుల నుండి వినియోగదారునికి వస్తువు చేరే లోపల చిల్లర వర్తకుల సంఖ్య పెరుగుతూ ఉంటే చిల్లర ధర కూడా పెరుగుతూనే వుంటుంది.

  ఉత్పత్తిదారిని ధర - $P_r$

  టోకు వర్తకుని ధర $(P_w) = P_r + M_w$ ($M_w$ = టోకు వర్తకుని లాభం)

  చిల్లర వర్తకుని ధర $(P_{re}) = P_w + M_{re}$ ($M_{re}$ చిల్లర వర్తకుని లాభం)

  $= P_r + M_w + M_{re}$
- టోకు ధరకు, చిల్లర ధరకు మధ్యగల బేధం - టోకు వర్తకుని లాభం.

**వ్యాపార నిర్వహణా రూపాలు**

- వ్యాపార నిర్వహణా రూపాలు ప్రధానంగా 4 రకాలు . అవి.

  1. ఏక యాజమాన్యం

  2. భాగస్వామ్యం

3. జాయింట్ స్టాక్ కంపెనీలు లేదా కార్పోరేషన్‌లు

4. సహకార సంఘాలు

**1. ఏక యాజమాన్యం:- "ప్రొప్రైటర్ షిప్".**

- ఏక యాజమాన్యం ఒక చిన్న వ్యాపార సంస్థ, ఇది సులభ వ్యవస్థ.
- ఏక యాజమ్యానంలో యజమాని తన ద్రవ్యాన్ని పెట్టుబడిగా పెడతాడు. అది సరిపోకపోతే ద్రవ్యాన్ని బ్యాంక్ నుంచి ఋణంగా పొందుతాడు.
- ఏకయాజమాన్యంలో యజమాని బాధ్యత అపరిమితమైనది.
- యజమాని మరణిస్తే వ్యాపారం కొనసాగవచ్చు లేదా కొనసాగింపకపోవచ్చు.

**2. భాగస్వామ్యం:-**

- భాగస్వామ్యంలో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ సంఖ్యలో వ్యక్తులు సభ్యులుగా వుంటారు.
- కొంతమంది భాగస్వాములు పెట్టుబడి మాత్రమే పెట్టి పనిచేయరు. వీరిని 'మౌనభాగస్వాములు' అంటారు
- ప్రతి భాగస్వామి కొంత పెట్టుబడిని పెడతాడు.
- భాగస్వామ్యం కూడా అపరిమిత బాధ్యత కలది.
- భాగస్వామి మరణిస్తే దాని చోట కొత్తభాగస్వామ్యం ఏర్పడవచ్చు ఏర్పడకపోవచ్చు.

**3. జాయింట్ స్టాక్ కంపెనీలు లేదా కార్పోరేషన్‌లు:-**

- వ్యాపారానికి కావాల్సిన పెట్టుబడిని భాగాలుగా విభజించి వాటిని ఎంపిక చేసిన ఏదో కొద్దిమందికి గానీ, ప్రజలకు గానీ అమ్మి ఆ ధనంతో వ్యాపార వ్యవస్థను నిర్వహించడాన్నే జాయింట్ స్టాక్ కంపెనీ లేదా కార్పోరేషన్ అంటారు.
- లిమిటెడ్ అనగా వాటాదారుడి యొక్క బాధ్యత పెట్టిన పెట్టుబడి మేరకే పరిమితంగా ఉండటం.

లిమిటెడ్ కంపెనీలు '2' రకాలు.

**1. ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు:-**

- ఇద్దరు కన్నా తక్కువ కాకుండా 50 మంది కన్నా ఎక్కువ కాకుండా సభ్యులుంటారు.
- పరిమిత భాగస్వామ్యం ఉంటుంది.
- వాటాదారుడు పెట్టిన పెట్టుబడి మేరకే బాధ్యతను కల్గివుంటాడు.
- భాగస్వామ్యానికి, ప్రైవేటు లిమిటెడ్ కంపెనీకి ప్రధాన తేడా ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలు పరిమిత బాధ్యతను కలిగి వుంటాయి.
- ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ నిరంతరం కొనసాగుతుంది.

**2. పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు :-**

- పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలకు సంఖ్యా నియమం లేదు. అనగా అపరిమిత భాగస్వామ్యం కలది.
- వాటాదారుడు పరిమిత బాధ్యతను కలిగి వుంటాడు.
- వాటాదారుడు తన వాటాను స్వేచ్ఛగా విక్రయించుకోవచ్చు డైరెక్టర్ బోర్డును సంప్రదించవలసిన అవసరం లేదు.

- పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ కూడా నిరంతరం కొనసాగుతుంది.

**4. సహకార సంఘాలు:-**

- "అందరి కొరకు తాను, తన కొరకు అందరు" అనే సూత్రం ఆధారంగా సహకార సంఘాలు పనిచేస్తాయి.
- వీటి లక్ష్యం అధిక సంక్షేమమే. కాని లాభార్జనకాదు.
- సహకార సంఘాలు స్నేహాన్ని, సమానత్వాన్ని, సౌభ్రాతత్వాన్ని పెంచుతాయి.
- సహకార సంఘాల నిర్వహణలో రాజకీయ జోక్యం అధికంగా ఉన్నది.
- సహకార సంఘాలు వ్యవసాయ ఋణాలు, మార్కెటింగ్ రంగాల్లో ముఖ్య పాత్రను పోషిస్తున్నాయి.

**మౌలిక ఆర్థిక ప్రశ్నలు**

- ప్రతి ఆర్థిక వ్యవస్థ కొన్ని మౌలిక ఆర్థిక ప్రశ్నలను ఎదుర్కోవలసి వస్తుంది. అవి:-

**1. ఏ వస్తుసేవలను ఉత్పత్తి చేయాలి?.**

- ప్రజలు కోరే అవసరాలు. దేశంలో లభించే ఆర్థిక వనరులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని బట్టీ ఉత్పత్తులు జరుగుతాయి.
- సాధారణంగా ఏ ఆర్థిక వ్యవస్థ అయినా 2 రకాల వస్తువులను ఉత్పత్తి చేయవచ్చు. అవి:
  1. వినియోగవస్తువులు
  2. మూలధన వస్తువులు
- ప్రస్తుత వినియోగానికి ప్రాముఖ్యతనిస్తే వినియోగ వస్తువులను, భవిష్యత్‌కు ప్రాధాన్యతను ఇస్తే మూలధన వస్తువులను ఉత్పత్తి చేస్తారు.

**2. ఏ విధంగా ఉత్పత్తి చేయాలి:-**

- ఏ విధంగా ఉత్పత్తి చేయాలనేది ఆయాకాలల్లో లభించే సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడి వుంటాయి.
- సాధారణంగా 2 రకాల ఉత్పత్తి పద్ధతులు అందుబాటులో వుంటాయి. అవి:-
  1. శ్రమ సాంద్రత పద్ధతి
  2. మూలధన సాంద్రత పద్ధతి
- పై 2 పద్ధతులలో ఏ పద్ధతి అనుగుణంగా వుంటే దానిని ఎంచుకోవాలి.
- అమర్త్యసేన్ అభివృద్ధి చెందుతున్న దేశాలు సరైన ఉత్పత్తి పద్ధతులను ఎంపిక చేసుకోవాలని సూచించాడు.

**3. ఎక్కడ, ఉత్పత్తి చేయాలి?**

- ఎక్కడ ఉత్పత్తి చేయాలి అనే ప్రశ్న వనరులు లభించే స్థలాలలో వస్తువుల ఉత్పత్తులు జరగాలి. ఆ ఉత్పత్తుల వల్ల కొత్త ఉద్యోగ అవకాశాలు ఏర్పడాలి అనే నిర్ణయాలు దారి తీస్తుంది.
- మనలాంటి దేశాలకు ఇది ఒక ముఖ్య ప్రశ్న.
- పారిశ్రామికీకరణ మూలంగా విద్యుత్, రహదారులు ఉద్యోగాలు వంటివి క్రొత్తగా ఏర్పడి ఆ పరిశ్రమల పరిసరాల ప్రాంతాలు వారు కూడా లాభపడతారు.

**4. ఎవరి కోసం ఉత్పత్తి చేయాలి?**

- దేశంలో అందరి ఆదాయాలు ఒకే విధంగా ఉండవు.

- విద్యా నైపుణ్యాల స్థాయిలను బట్టి ఆదాయ స్థాయిల్లో బేధాలు ఏర్పాడతాయి.
- ఆధాయస్థాయి ప్రజల కొనుగోలు శక్తిని నిర్ణయిస్తుంది.
- ప్రాథమిక అవసరాలే దేశంలో లభించనపుడు, విలాస వస్తువుల ఉత్పత్తి జరపడం అర్థరహితంగా వుంటుంది.

# 26. డిమాండ్ విశ్లేషణ

- డిమాండ్ అనే భావనకు అర్థశాస్త్రంలో చాలా ప్రాముఖ్యత ఉంది.
- వినియోగదారునికి ఒక వస్తువును కొనాలనే కోరికతో పాటు కొనుగోలు శక్తి కూడా ఉన్నట్లయితే ఆ వస్తువుకు డిమాండ్ ఏర్పడుతుంది.

**డిమాండ్:-** ఒక నిర్ణీత కాలంలో నిర్ణీత ధర వద్ద మార్కెట్‌లో కొనుగోలుకు సిద్ధంగా ఉన్న వస్తువేల పరిమాణాన్ని డిమాండ్ అంటారు.

**డిమాండ్‌నును నిర్ణయించు అంశాలు:-**

- డిమాండ్‌ను వివిధ అంశాలు నిర్ణయిస్తాయి. వీటినే నిర్ధారకాలు అని కూడా అంటారు. అవి.

**1. వస్తువు ధర (P) :-**

- వస్తువు ధర తగ్గితే డిమాండ్ పెరుగుతుంది. ధర పెరిగితే డిమాండ్ తగ్గుతుంది. కనుక ఒక వస్తువు డిమాండ్‌ను దాని ధర నిర్ణయిస్తుంది.

**2. వినియోగదారుని ఆదాయం (Y) :-**

- వినియోగదారుని ఆదాయం కూడా డిమాండ్‌ను నిర్ణయిస్తుంది. వినియోగదారుని ఆదాయం పెరిగితే డిమాండ్ పెరుగుతుంది. ఆదాయం తగ్గితే డిమాండ్ తగ్గుతుంది. అనగా ఆదాయానికి, డిమాండ్‌కు మధ్య అనులోమ సంబంధం ఉంటుంది.

**3. ప్రత్యామ్నాయ, పూరక వస్తువుల ధరలు (Psc) :-**

- ప్రత్యామ్నాయ వస్తువుల విషయంలో (టీ, కాఫీ) ఒక వస్తువు ధర పెరిగితే మరొక వస్తువు డిమాండ్ పెరుగుతుంది. ఒక వస్తువు ధర తగ్గితే మరొక వస్తువు డిమాండ్ తగ్గుతుంది కనుక ధరకు, డిమాండ్‌కు మధ్య అనులోమ సంబంధం ఉంటుంది.
- పూరక వస్తువుల విషయంలో (బైక్,పెట్రోల్) ఒక వస్తువు ధర తగ్గితే మరొక వస్తువు డిమాండ్ పెరుగుతుంది. ఒక వస్తువు ధర పెరిగితే మరొక వస్తువు డిమాండ్ తగ్గుతుంది. కనుక పూరక వస్తువుల విషయంలో ధరకు, డిమాండ్‌కు మధ్య విలోమ సంబంధం ఉంటుంది.

**4. వినియోగదారుని అభిరుచులు (T) :-**

- అందరి అభిరుచులు ఒకే విధంగా ఉండవు.
- ఒక వినియోగదారుడు ఒక వస్తువు పట్ల అభిరుచిని పెంచుకున్నట్లయితే ఆ వస్తువు డిమాండ్ పెరుగుతుంది.

**డిమాండ్ ఫలం:-**

- ఒక వస్తువు యొక్క డిమాండ్‌కు, డిమాండ్‌ను నిర్ణయించు అంశాలకు మధ్యగల సంబంధాన్ని తెలియచేసే

దానిని డిమాండ్ ఫలం అంటారు.

- డిమాండ్ ఫల సమీకరణాన్ని ఈ క్రింది విధంగా రాయవచ్చు.

$D_x = f(P_x, Y, Psc, T)$

$D_x$ = x వస్తువు యొక్క డిమాండ్

$P_x$ = x వస్తువు యొక్క ధర

Y = వినియోగదారుని ఆదాయం

Psc = ప్రత్యామ్నాయ, పూరక వస్తువుల ధరలు

T = వినియోగదారుని అభిరుచులు

f = ప్రమేయ సంబంధం.

- పై సమీకరణంలో $P_x$, Y, Psc, T లను స్వతంత్ర చలాంకాలుగా, $D_x$ ను ఆధార చలాంకంగా చెప్పవచ్చును.

**డిమాండ్ - రకాలు**

- డిమాండ్‌ను నిర్ణయించు అంశాలను ఆధారంగా చేసుకొని డిమాండ్‌ను 3 రకాలుగా తెలుపవచ్చు.

అవి. 1. ధర డిమాండ్

2. ఆదాయం డిమాండ్

3. జాత్యాంతర డిమాండ్

**1. ధర డిమాండ్ (Price Demand)**

- ధర డిమాండ్ వస్తుధరకు, దాని డిమాండ్ పరిమాణానికి మధ్యగల సంబంధాన్ని తెలుపుతుంది.

- ధర డిమాండ్‌ను అధ్యయనం చేసేటపుడు డిమాండ్‌ను నిర్ణయించు ఇతర అంశాలు మారకుండా స్థిరంగా ఉంటాయనే ప్రమేయం చేయటం జరుగుతుంది.

- దీనినే "CETERIS PARIBUS" అంటారు దీని అర్థం "ఇతర అంశాలు మారకుండా స్థిరంగా ఉండటం" (ధర కాకుండా)

- ధర డిమాండ్ ఫలాన్ని $D_x = f(P_x)$ గా వ్రాస్తాము.

$D_x$ = x వస్తువు యొక్క డిమాండ్

$P_x$ = x వస్తువు యొక్క ధర

- ఒక వస్తువు డిమాండ్ కేవలం దాని ధర మీదనే ఆధారపడి ఉంటుందని ధర డిమాండ్ తెలుపుతుంది.

**డిమాండ్ పట్టిక:-**

- ఒక వస్తువు యొక్క వివిధ ధరల వద్ద ఎంతెంత డిమాండ్ పరిమాణం ఉందో తెలిపే పట్టికను డిమాండ్ పట్టిక అంటారు?

- డిమాండ్ పట్టిక 2 రకాలు:-

1. వైయుక్తిక డిమాండ్ పట్టిక:-

- ఒక వినియోగదారుడు ఒక వస్తువును వివిధ ధరల వద్ద ఎంత పరిమాణంలో కొనుగోలు చేస్తున్నాడో తెలియజేసే పట్టికను వైయుక్తిక డిమాండ్ పట్టిక అంటారు.

| వస్తువు ధర | డిమాండ్ పరిమాణం |
|---|---|
| 5 | 1 |
| 4 | 2 |
| 3 | 3 |
| 2 | 4 |
| 1 | 5 |


- డిమాండ్ పట్టిక ఒక వస్తువు యొక్క ధరకు, డిమాండ్ పరిమాణానికి విలోమ సంబంధం ఉంటుందని తెలుపుతుంది.

**2. మార్కెట్ డిమాండ్ పట్టిక:-**

- వివిధ వినియోగదారుల యొక్క వైయుక్తిక డిమాండ్ పట్టికలను కలుపుతూ మార్కెట్ డిమాండ్ పట్టికను పొందచవచ్చును.
- మార్కెట్ డిమాండ్ పట్టిక కూడా ధరకు, డిమాండ్‌కు మధ్య విలోమ సంబంధాన్ని తెలుపుతుంది.ౌ

**డిమాండ్ రేఖ:-**

- పట్టికలోని అంశాలు ఆధారంగా డిమాండ్ రేఖను గీయవచ్చు.




- డిమాండ్ రేఖ ఎడమ నుండి కుడికి కిందకి "ఋణాత్మక వాలు"ను కలిగి ఉంటుంది.

**డిమాండ్ సూత్రం:**

- ఇతర అంశాలు మారకుండా స్థిరంగా ఉన్నపుడు (CETERIS PARIBUS) ఒక వస్తువు ధర తగ్గితే దాని డిమాండ్ పెరుగుతుంది. ధర పెరిగితే దాని డిమాండ్ తగ్గుతుంది. కనుక ధరకు, డిమాండ్‌కు మధ్య విలోమ సంబంధం ఉంటుంది.

# 27. సప్లయ్ విశ్లేషణ

- ఒక నిర్ణీత కాలంలో నిర్ణీత ధర వద్ద మార్కెట్‌లో అమ్మకానికి సిద్ధంగా ఉంచిన వస్తుసేవల పరిమాణాన్ని సప్లయ్ అంటారు.

**సప్లయ్ నిర్ణయించు అంశాలు:-**

- ఉత్పత్తిదారుడు వస్తువులకు సంబంధించిన సప్లయ్‌ని వివిధ అంశాల ఆధారంగా నిర్ణయిస్తాడు. అవి:-

1. వస్తువు ధర (P)
2. ఉత్పత్తి కారకాల ధరలు ($P_1$)
3. సాంకేతిక పరిజ్ఞానం (T)
4. వాతావరణ పరిస్థితులు (W)
5. ప్రభుత్వ విధానాలు (G)
6. అమ్మకం దార్ల సంఖ్య (N)

**సప్లయ్ ఫలం:-**

- సప్లయ్‌కి, సప్లయ్‌ని నిర్ణయించు అంశాలను మధ్యగల సంబంధాన్ని తెలిపే దానిని సప్లయ్ ఫలం అంటారు. దానిని ఈ క్రింది సమీకరణంతో సూచించవచ్చు.

$S_x = f(P_x, P_1, T, W, G, N)$

- సప్లయ్‌ని నిర్ణయించు అంశాలలో ప్రధానమైనది - ధర.
- వస్తువు యొక్క ధరకు మరియు సప్లయ్ పరిమాణానికి గలక సంబధాన్ని $S_x = f(P_x)$ గా వ్రాయవచ్చును.
- వస్తువు యొక్క ధరకు, సప్లయ్ పరిమాణానికి మధ్యగల సంబంధాన్ని అధ్యయనం చేసేటపుడు వస్తువు యొక్క సప్లయ్‌ని నిర్ణయించే ఇతర అంశాలు స్థిరంగా ఉంటాయనే ప్రమేయం చేయడం జరుగుతుంది.

**సప్లయ్ పట్టిక:-**


- ఒక వస్తువు యొక్క వివిధ ధరల వద్ద ఆ వస్తువును ఎంత పరిమాణంలో అమ్మటానికి అమ్మకం దారుడు సిద్ధంగా ఉంటాడో దానిని సప్లయ్ పట్టిక తెలుపుతుంది.
- సప్లయ్ పట్టిక వస్తువు ధర పెరిగితే సప్లయ్ పెరుగుతుందనీ, ధర తగ్గితే సప్లయ్ తగ్గుతుందని ధరకు, సప్లయ్‌కి మధ్య అనులోమ సంబంధం ఉంటుందని తెలుపుతుంది
- వివిధ అమ్మకందారుల సప్లయ్ పట్టికలను కలుపగా

| వస్తువు ధర | సప్లయ్ పరిమాణం |
|---|---|
| 1 | 10 |
| 2 | 20 |
| 3 | 30 |
| 4 | 40 |
| 5 | 50 |

మార్కెట్ సప్లయ్ పట్టిక వస్తుంది.

**సప్లయ్ రేఖ:-**

- సప్లయ్ రేఖ ఎడమ నుండి కుడికి పైకి పోతూ ధనాత్మక వాలును కల్గి వుంది. దీనికి గల కారణం ధరకు, సప్లయ్‌కి మధ్యగల అనులోమ సంబంధం.




**సప్లయ్ సూత్రం:-**

- సప్లయ్‌ని నిర్ణయించు ఇతర అంశాలలో మార్పు లేకుండా ఒక వస్తువు ధర పెరిగితే సప్లయ్ పెరుగుతుంది. ధర తగ్గితే సప్లయ్ తగ్గుతుంది. కనుక ధరకు, సప్లయ్‌కి మధ్య అనులోమ సంబంధం ఉంటుంది.

# 28.విలువ సిద్ధాంతం

- వస్తుసేవల అమ్మకాలు లేదా కొనుగోళ్ళను మారకం లేదా వినిమయం అంటారు.
- మారకం అనేదిక మార్కెట్‌లో జరుగుతుంది.
- మార్కెట్‌లోనే వస్తుసేవల ధరలను నిర్ణయించడం జరుగుతుంది.

మార్కెట్: మార్కెట్ అనగా ఒక వస్తువు యొక్క అమ్మకాలు, కొనుగోలు జరిగే ప్రదేశం అని అర్థం.

- కానీ ఆధునిక కాలంలో ఒక వస్తువును అమ్మటానికి, కొనుగోలుకు మార్కెట్‌కు వెళ్ళాల్సిన అవసరం లేదు. ఈ వస్తు అమ్మకాలు, కొనుగోళ్ళు సమాచార వ్యవస్థ ద్వారా మార్కెట్‌కు వెళ్ళకుండా జరుపవచ్చు.
- "అమ్మకం దార్లను, కొనుగోలు దార్లను ఒక దగ్గరకు చేర్చే యంత్రాంగమే మార్కెట్" - ఎడ్వర్డ్స్

**మార్కెట్ - వర్గీకరణ:-**

- మార్కెట్‌లను స్థూలంగా 3 - రకాలుగా వర్గీకరించవచ్చు.

ఎ. ప్రాంతాన్ని బట్టి మార్కెట్‌లు

బి. కాలాన్ని బట్టి మార్కెట్‌లు

సి. పోటీని బట్టి మార్కెట్‌లు

**ఎ. ప్రాంతాన్ని/స్థలాన్ని బట్టి మార్కెట్:- 3 రకాలు**

**1. స్థానిక మార్కెట్:-**

- వస్తువు యొక్క అమ్మకాలు, కొనుగోళ్ళు అది ఉత్పత్తి అయ్యే ప్రాంతానికి పరిమితమై వుంటే దానిని స్థానిక

మార్కెట్ అంటారు.

- దూర ప్రాంతాలకు తరలించడం సాధ్యంకానీ, నశ్వర వస్తువులకు స్థానిక మార్కెట్ / ప్రాంతీయ మార్కెట్ ఉంటుంది. ఉదా:- పూలు, పండ్లు, కూరగాయలు మొ॥వి.
- ప్రస్తుతం ఈ వస్తువులను నిల్వ చేసి, రవాణా చేసే సౌకర్యాలు వచ్చాయి.

**2. జాతీయ మార్కెట్ / దేశీయ మార్కెట్:-**

- ఒక వస్తువుకు దేశంలోని వివిధ ప్రాంతాల్లో డిమాండ్, సప్లయ్‌లు ఉన్నట్లయితే ఆ వస్తువుకు జాతీయ / దేశీయ మార్కెట్ ఉన్నట్లుగా చెప్పవచ్చు. ఉదా:- గోధుమ, పత్తి మొ॥వి.

**3. అంతర్జాతీయ మార్కెట్:-**

- ఒక వస్తువుకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్, సప్లయ్‌లు ఉన్నట్లయితే... ఆ వస్తువుకు అంతర్జాతీయ మార్కెట్ ఉన్నట్లుగా చెప్పవచ్చును. ఉదా:- బంగారం, వెండి, వజ్రాలు.

**బి. కాలాన్ని బట్టి మార్కెట్ :- 3 రకాలు.**

**1. అతి స్వల్పకాలిక మార్కెట్:-**

- ఉత్పత్తిదారుడు అతిస్వల్పకాలంలో ఉత్పత్తిలో ఎలాంటి మార్పు చేయలేడు కాబట్టి అతి స్వల్పకాలంలో సప్లయ్ మారకుండా స్థిరంగా ఉంటుంది.
- అతి స్వల్పకాలంలో వస్తువు ధరపై పూర్తిగా డిమాండ్ ప్రభావం ఉంటుంది.
- అతి స్వల్పకాలంలో ఉండే ధరను "మార్కెట్ ధర" అంటారు.

**2. స్వల్పకాలిక మార్కెట్:-**

- స్వల్పకాలంలో ఉత్పత్తి దారుడు చర ఉత్పత్తి కారకాలను మార్చటం వల్ల కొంతవరకు సప్లయ్‌ని మార్చగలడు.
- స్వల్పకాలిక మార్కెట్‌లో ఉండే ధరను కూడా "మార్కెట్ ధర" అంటారు.

**3. దీర్ఘకాలిక మార్కెట్:-**

- దీర్ఘ కాలంలో ఉత్పత్తి దారుడు అన్ని ఉత్పత్తి కారకాలను మార్చి మార్కెట్‌లోని డిమాండ్‌కు అనుగుణంగా సప్లయ్‌లో మార్పులు చేయవచ్చు.
- దీర్ఘకాలంలో మార్కెట్‌లో నిర్ణయించబడే ధరను "సహజ ధర" అంటారు.
- దీర్ఘకాలంలో డిమాండ్, సప్లయ్‌ల మధ్య సమతౌల్యాన్ని సాధించవచ్చు.

**సి. పోటీని బట్టి మార్కెట్:- 2 రకాలు**

**1. సంపూర్ణ పోటీ మార్కెట్:-**

- అనేక మంది అమ్మకందార్లు, కొనుగోలు దార్లుండి మార్కెట్ అంతటా ఒకే ధర కలిగిన మార్కెట్‌ను సంపూర్ణ పోటీ మార్కెట్ అంటారు.

**2. అసంపూర్ణ పోటీ మార్కెట్:-**

- అసంపూర్ణ పోటీ మార్కెట్‌ను ఉత్పత్తి దార్ల సంఖ్య ఆధారంగా తిరిగి 4 రకాలుగా వర్గీకరించవచ్చు. అవి:-

  1. ఏకస్వామ్యం
  2. ఏకస్వామ్యపోటీ
  3. ద్విస్వామ్యం

4. పరిమిత స్వామ్యం

**సంపూర్ణ పోటీ మార్కెట్ లక్షణాలు:-**

1. అనేకమంది అమ్మకందార్లు, కొనుగోలు దార్లుంటారు.
2. సజాతీయ వస్తువులను (ఏకజాతీయ) ఉత్పత్తి చేస్తారు.
3. ప్రభుత్వ జోక్యం ఉండదు.
4. ఉత్పత్తి కారకాలకు గమనశీలత ఉంటుంది.
5. సంస్థల ప్రవేశ, నిష్క్రమణలకు పూర్తి స్వేచ్ఛఉంటుంది.
6. ప్రకటన, రవాణా ఖర్చులుండవు.
7. మార్కెట్‌ను సంబంధించిన సంపూర్ణ జ్ఞానం వినియోగదార్లకు తెలిసి వుంటుంది.
8. ఈ మార్కెట్ అంతటా ఒకే ధర ఉంటుంది.

**సంపూర్ణ పోటీ మార్కెట్‌లో ధర నిర్ణయం:-**

- సంపూర్ణ పోటీ మార్కెటల్‌లో వస్తువు ధరను మార్కెట్ సప్లయ్, డిమాండ్‌లు కలిసి నిర్ణయిస్తాయి.
- మార్కెట్ డిమాండ్ డిమాండ్ సూత్రం ఆధారంగా పనిచేస్తుంది.
- మార్కెట్ సప్లయ్ సప్లయ్ సూత్రం ఆధారంగా పనిచేస్తుంది.
- మార్కెట్ సప్లయ్, మార్కెట్ డిమాండ్ సమానమైన చోట సమతౌల్య ధర నిర్ణయం అవుతుంది.
- సమతౌల్య ధరను మార్కెట్ "క్లియరింగ్ ధర" అని కూడా అంటారు.
- మార్కెట్ నిర్ణయించిన ధరను ఉత్పత్తి దార్లు అనుసరిస్తారు. కనుక ఉత్పత్తి దార్లు ఈ మార్కెట్‌లో ధరను స్వీకరించే స్థితిలో ఉంటారు.
- పై రేఖా పటంలో బిందువు వద్ద డిమాండ్, సప్లయ్‌లు సమానం అయినాయి. ఈ బిందువు మార్కెట్‌లో సమతౌల్యాన్ని తెలుపుతుంది.


| వస్తువు ధర | సప్లయ్ పరిమాణం | మార్కెట్ సప్లయ్ |
|---|---|---|
| 1 | 50 | 10 |
| 2 | 40 | 20 |
| 3 | 30 | 30 — సమతౌల్య ధర |
| 4 | 20 | 40 |
| 5 | 10 | 50 |

- పై పట్టికలో 3 రూ॥ల ధర వద్ద సప్లయ్ పరిమాణం, డిమాండ్ పరిమాణానికి సమానంగా ఉంది. దీనినే సమతౌల్య ధర అంటారు. సమతౌల్య ధర 3 రూ॥లు. సమతౌల్య వస్తువ పరిమాణం - 30 యూనిట్లు.

- సప్లయ్ కంటే డిమాండ్ అధికంగా ఉంటే వినియోగదార్ల మధ్యగల పోటీ సమతౌల్య ధరను పెంచుతుంది.
- మార్కెట్ డిమాండ్ కంటే మార్కెట్ సప్లయ్ అధికంగా వుంటే అమ్మకం దార్ల మధ్యగల పోటీ సమతౌల్య ధరను తగ్గిస్తుంది.
- వాస్తవ ప్రపంచంలో సంపూర్ణ పోటీ మార్కెట్ ఉండదు. అందుకని దీనిని ఆదర్శ మార్కెట్ (లేదా) నమూనా మార్కెట్ అని వ్యవహరిస్తారు.

**రేఖ**

- పై రేఖా పటంలో 'E' బిందువు వద్ద డిమాండ్, సప్లయ్‌లు సమానం అయినాయి. ఈ బిందువు మార్కెట్‌లో సమతౌల్యాన్ని తెలుపుతుంది.




# 29.పంపిణీ సిద్ధాంతం

- ముడి పదార్థాలకు ప్రయోజనం చేకూర్చి అంతిమ వస్తువులుగా రూపు దిద్దే ప్రక్రియను ఉత్పత్తి అంటారు. ఉత్పత్తికి ఆధారం వినియోగం.
- వస్తూత్పత్తికి దోహదపడే అంశాలను ఉత్పత్తి కారకాలనీ/ఉత్పాదకాలనీ/ఉత్పాదక వనరులు అని అంటారు.
- ఉత్పత్తి కారకాలకు వాటి వాటి ప్రతిఫలాలు పంచి ఇవ్వటాన్నే పంపిణీ అంటారు.

**ఉత్పత్తి కారకాలు:-**

**1. భూమి:-**

- భూమి ప్రకృతి ప్రసాదించిన వరం.
- అర్థశాస్త్రంలో భూమి అనగా భూమిపై గల అడవులు, నీరు, ఖనిజాలు మొదలైన ఉత్పత్తికి సహాయపడే వాటినన్నింటిని భూమిగా పరిగణిస్తారు.

భూమియొక్క ప్రత్యేకతలు:-

1. భూమి ప్రకృతి ఇచ్చిన కానుక.
2. భూమి యొక్క సప్లయ్ పరిమితం / స్థిరం (లేదా) సంపూర్ణ అవ్యాకోచత్వం
3. భూమికి గమనశీలత లేదు.
4. భూమికి ఉత్పత్తి వ్యయం ఉండదు.
5. భూసారంలో తేడాలుంటాయి.
6. భూమికి ఇచ్చే ప్రతిఫలం - భాటకం.

**2. శ్రమ :-**

- ద్రవ్యరూపంలో కానీ, వస్తురూపంలో కానీ ప్రతిఫలాన్ని ఆశించి చేసే మానసిక లేదా శారీరకమైన పనినే శ్రమ అంటారు.
- శ్రమను అందించువారు శ్రామికులు.
- కారల్‌మార్క్స్ శ్రామికులను మాత్రమే ఉత్పత్తి కారకంగా భావిస్తాడు.
- శ్రామికుడు ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొనందుకు అతనికి ఇచ్చే ప్రతిఫలమే వేతనం.

**శ్రమ యొక్క లక్షణాలు:**

1. శ్రమను శ్రామికుని నుండి విడదీయలేము.
2. శ్రామికునికి ఒక రోజు పని లభించకపోతే ఆ రోజు అతని శ్రమ వృధా అవుతుంది.
3. శ్రామికులకు గమనశీలత ఉంటుంది.

**3. మూలధనం:-**

- వస్తుసేవల ఉత్పత్తికి వాడే ద్రవ్యాన్నే మూలధనం అంటారు.
- మూలధనం పొదుపుపై ఆధారపడి వుంటుంది.
- మూలధనం ఉత్పత్తి చేయబడిన ఉత్పత్తి కారకం.
- మూలధనం 2 రకాలు.
  1. స్థిర మూలధనం ఉదా:- యాంత్రాలు, పరికరాలు, భవనాలు.
  2. చర మూలధనం ఉదా:- శ్రామికులకిచ్చే వేతనాలు, ముడి పదార్థాల కొనుగోలు, విద్యుత్ రవాణాలకు అయ్యే ఖర్చు.
- ఉత్పత్తి ప్రక్రియలో మూలధనాన్ని వాడుకున్నందుకు గాను దానికి ఇచ్చే ప్రతిఫలమే వడ్డీ.

**4. వ్యవస్థాపన / ఉద్యమదారుడు :-**

- ఇతర ఉత్పత్తి కారకాలు అయిన భూమి, శ్రమ, మూలధనంలను సమన్వయ పరిచి ఉత్పత్తి ప్రక్రియను చేపట్టే నిర్వహణా కార్యక్రమాన్ని వ్యవస్థాపన అంటారు.
- వ్యవస్థాపకున్నిఉద్యమదారుడు అని అన్న ఆర్థికవేత్త - షుంపీటర్.
- ఉత్పత్తి ప్రక్రియను చేపట్టినందుకు గానూ వ్యవస్థాపనకు వచ్చే ప్రతిఫలం - లాభం.
- లాభం = మొత్తం రాబడి - మొత్తం వ్యయం

  $P_r = TR - TC$
- $TR = TC$ ఉన్నప్పుడు లాభం శూన్యం / సామాన్య లాభాలు.
- $TR > TC$ ఉన్నప్పుడు లాభం / లాభం ధనాత్మకం / గరిష్ఠ లాభాలు
- $TR < TC$ ఉన్నప్పుడు నష్టం / లాభం ఋనాత్మకం

**5. సాంకేతిక పరిజ్ఞానం:-**

- ఉత్పత్తి కారకాలను ఏకీకృత మొనర్చి ఉపయోగకరమైన వస్తుసేవలుగా మార్చుటకు అసవరమగు జ్ఞానాన్ని సాంకేతిక పరిజ్ఞానం అంటారు.

- సాంకేతిక పరిజ్ఞానానికి ప్రతిఫలంగా "రాయల్టీ"ని ఇస్తారు.

**ఉత్పత్తి ఫలం:-**

- భౌతిక ఉత్పత్తికి, ఉత్పత్తి కారకాలకు మధ్యగల సంబంధాన్నే ఉత్పత్తి ఫలం అంటారు. దీనిని ఈ క్రింది సమీకరణంతో సూచిస్తారు.

Q=f(N,C,K,O) - 6th Class

O=f(a,b,c,d) - Intermidate

Q (or) O = ఉత్పత్తి — K (or) C= మూలధనం

N (or) a = భూమి — O (or) d = వ్యవస్థాపన

L (or) b = శ్రమ — f = ప్రమేయ సంబంధం

## 30. ఆర్థిక వ్యవస్థలు - రకాలు

★ ఆర్థికవ్యవస్థలు 3 రకాలు అవి :

(1) పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ, (2) సామ్యవాద ఆర్థిక వ్యవస్థ, (3) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ.

<u>పెట్టుబడిదారీ ఆర్థికవ్యవస్థ :</u>

★ ప్రధాన ఉత్పతి రంగాల్లో పెద్దసంఖ్యలో ప్రైవేటు వాణిజ్య సంస్థలుండటం.

★ స్వేచ్ఛా విపణి వ్యవస్థ అంటారు.

★ డిమాండు, సప్లయ్ కలిసి ధరలు నిర్ణయిస్తాయి.

★ ఈ వ్యవస్థకు ఉదాహరణ పశ్చిమ యూరపు, ఉత్తర అమెరికా.

<u>సామ్యవాద ఆర్థికవ్యవస్థ :</u>

★ వస్తువుల సరఫరాలను, సేవలను ప్రభుత్వరంగ సంస్థలు నిర్వహిస్తాయి.

★ ప్రభుత్వ పెట్టుబడుల యాజమాన్యం ఉంటుంది.

★ ఒక కేంద్రీకృత ప్రణాళికా వ్యవస్థ ఉంటుంది.

★ ఉదా : చైనా, తూర్పుయూరపు దేశాలు.

<u>మిశ్రమ ఆర్థికవ్యవస్థ :</u>

★ వస్తువుల ఉత్పత్తి, సరఫరాలు, సేవలు ప్రైవేటు సంస్థలు, ప్రభుత్వ సంస్థల యాజమాన్యంలోనూ ఉంటాయి.

★ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సంస్థలను ప్రభుత్వరంగం (Public Society) అంటారు. ఉదా : ముఖ్యమైన పరిశ్రమలు, బ్యాంకులు, భీమా సంస్థలు.

★ ప్రభుత్వరంగం స్వంతదారులు ప్రజలు.

★ వైయక్తిక యజమానులు, షేర్‌హోల్డర్లు ఆధీనంలోని సంస్థలోను ప్రైవేటు రంగం అంటారు. ఉదా : వ్యవసాయం.

★ ప్రైవేటు, పబ్లిక్ రంగాలు రెండింటికీ చెందిన సంస్థలు కూడా మనదేశంలో ఉన్నాయి. ఇటువంటి వాటిని ఉమ్మడి రంగం అంటారు. (జాయింట్ సెక్టార్).

# 31. జాతీయాదాయం

- ఒక దేశ ఆదాయాన్నే జాతీయాదాయం అంటారు.
- ఒక దేశంలో ప్రజలందరి ఆదాయాల మొత్తమే జాతీయాదాయం
- ఒక దేశంలో ఒక సంవత్సర కాలంలో ఉత్పత్తి అయిన అంతిమ వస్తుసేవల విలువల మొత్తాన్ని జాతీయాదాయం అంటారు.
- భారత్‌లో మొట్టమొదట జాతీయాదాయాన్ని గణించినది - దాదాబాయి నౌరోజీ. (1868-70)
- భారత్‌లో శాస్త్రీయ పద్ధతిలో మొదట జాతీయాదాయాన్ని లెక్కించినవారు - వి.కె.ఆర్.వి. రావు (1931-32)
- స్వాతంత్ర్యానంతరం జాతీయాదాయం లెక్కించుటకు 1949 ఆగష్టు 04 న దీనికి ఛైర్మన్ - పి.సి. మహాలనోబిస్. సభ్యులు- 1. డి.ఆర్. గాడ్గిల్, 2. వి.కె.ఆర్.వి. రావు.
- జాతీయదాయాన్ని శాశ్వత ప్రాతిపదికన అంచనా వేయడానికి 1954లో ఢిల్లీ ప్రధాన కేంద్రంగా సి.ఎస్.ఒ. ను స్థాపించారు.
- ప్రస్తుతం మన దేశంలో జాతీయాదాయాన్ని లెక్కిస్తున్నది - కేంద్ర గణాంక సంస్థ (సి.ఎస్.ఒ)
- జాతీయదాయ గణనలో మాధ్యమిక వస్తువుల విలువను పరిగణనలోకి తీసుకోరాదు.

**జాతీయాదాయం - వివిధ భావనలు:-**

1. మార్కెట్ ధరల్లో స్థూళ జాతీయోత్పత్తి

- ఒక సంవత్సర కాలంలో ఒక దేశపౌరుల ద్వారా ఉత్పత్తి అయిన అంతిమ వస్తుసేవల విలువను వాటి మార్కెట్ దరలతో గుణించగా వచ్చే దానిని మార్కెట్ ధరల్లో స్థూల జాతీయోత్పత్తి అంటారు.
- స్థూల జాతీయోత్పత్తిలో అంతిమ వస్తుసేవలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి.
- ఏ వస్తువునూ రెండుసార్లు లెక్కించరాదు.
- స్థూల జాతీయోత్పత్తిలోని ఈ క్రింది అంశాలు భాగాలుగా ఉంటాయి.

$GNP_{MP}=C+I+G+(X-M)+(R-P)$

C= వినియోగం

I= స్థూల దేశీయ పెట్టుబడి

G= ప్రభుత్వ వ్యయం

X= ఎగుమతులు

M= దిగుమతులు

X-M= నికర ఎగుమతులు (లేదా) విదేశీ నికర రాబడులు

R= వసూళ్ళు (లేదా) విదేశాల నుండి వచ్చు ఆదాయం

P= చెల్లింపులు (లేదా) విదేశాలకు చేయు చెల్లింపులు

R-P= విదేశీ నికర ఆదాయ బదిలీక విలువ

2. కారకాల ధరల్లో స్థూలజాతీయోత్పత్తి: ($GNP_{FC}$)

- మార్కెట్ ధరల్లో స్థూల జాతీయోత్పత్తి నుండి పరోక్ష పన్నులను (IT) తీసివేసి సబ్సిడీలను (S) కలుపగా వచ్చేదే కారకాల ధరల్లో స్థూళ జాతీయోత్పత్తి అంటారు.

$GNP_{FC}=GNP_{MP}-IT+S$

$=C+I+G+(X-M)+(R-P)-IT+S$

ఇందులో... IT= పరోక్ష పన్నులు

S= సబ్సిడీలు

3. స్థూల దేశీయోత్పత్తి. (GDP)

- ఒక దేశంలో ఒక సంవత్సర కాలంలో ఆక దేశ సరిహద్దులోపల ఉత్పత్తి చేయబడిన అంతిమ వస్తుసేవల విలువల మొత్తాన్నే స్థూళ దేశీయోత్పత్తి అంటారు.
- స్థూల జాతీయోత్పత్తి నుండి విదేశీ నికర ఆదాయ బదిలీక విలువను తీసివేస్తే స్థూల దేశీయోత్పత్తి తెలుస్తుంది.

$GDP=GNP-(R-P)$

$=C+I+G+(X-M)+(R-P)-(R-P)$

$=C+I+G+(X-M)$

**ఇది 2 రకాలు:-**

ఎ. మార్కెట్ ధరల్లో స్థూల దేశీయోత్పత్తి: ($GDP_{MP}$)

($GDP_{MP}$)= మార్కెట్ ధరల్లో స్థూల జాతీయోత్పత్తి - విదేశీ నికర ఆదాయ బదిలీ విలువ.

$=C+I+G+(X-M)+(R-P)-(R-P)$

$=C+I+G+(X-M)$

$GDP_{MP}=GNP_{MP}-(R-P)$

బి. కారకాల ధరల్లో స్థూళ దేశీయోత్పత్తి:-($GDP_{FC}$)

($GDP_{FC}$)= కారకాలక ధరల్లో స్థూల జాతీయోత్పత్తి - విదేశీ నికర ఆదాయ బదిలీ విలువ.

$=GNP_{FC}-(R-P)$

$=C+I+G+(X-M)+(R-P)-IT+S-(R-P)$

$GDP_{FC}=C+I+G+(X-M)-IT+S$

4. నికర దేశీయోత్పత్తి:- (NDP)

- స్థూల దేశీయోత్పత్తి నుండి తరుగుదలను తీసివేస్తే నికర దేశీయోత్పత్తి తెలుస్తుంది.
- వస్తుసేవలను ఉత్పత్తి చేసేటపుడు కాలక్రమంలో యంత్రాలు, యంత్రపరికరాలు కొంత అరుగుదులకు లోనవుతాయి. ఈ అరుగుదలనే మూలధన తరుగుదల అంటారు.
- నికర దేశీయోత్పత్తి 2 రకాలు:-

ఎ. మార్కెట్ ధరల్లో నికర దేశీయోత్పత్తి:- ($NDP_{MP}$)

($NDP_{MP}$)= మార్కెట్ ధరల్లో స్థూల దేశీయోత్పత్తి - తరుగుదల

$= GDP_{MP}-D$

$= C+I+G+(X-M)-D$

బి. కారకాల ధరల్లో నికర దేశీయోత్పత్తి:- ($NDP_{FC}$)

($NDP_{FC}$)= కారకాల ధరల్లో స్థూల దేశీయోత్పత్తి - తరుగుదల

$= GDP_{FC}-D$

$= C+I+G+(X-M)-IT+S-D$

5. నికర జాతీయోత్పత్తి:- (NNP)

- స్థూల జాతీయోత్పత్తి నుండి తరుగుదులను తీసివేయగా నికర జాతీయోత్పత్తి తెలుస్తుంది.
- నికర జాతీయోత్పత్తి 2 రకాలు.

ఎ. మార్కెట్, ధరల్లో నికర జాతీయోత్పత్తి:- $NNP_{MP}$

- మార్కెట్ ధరల్లో స్థూల జాతీయోత్పత్తి నుండి తరుగుదలను తీసివేయగా మార్కెట్ ధరల్లో నికర జాతీయోత్పత్తి తెలుస్తుంది.

$NNP_{MP}$= మార్కెట్ ధరల్లో స్థూళ జాతీయోత్పత్తి - తరుగుదల

$= GNP_{MP}-D$

$= C+I+G+(X-M)+(R-P)-D$

బి. కారకాల ధరల్లో నికర జాతీయోత్పత్తి:- $NNP_{FC}$

- కారకాల ధరల్లో స్థూల జాతీయోత్పత్తి నుండి తరుగుదలను తీసివేస్తే కారకాల ధరల్లో నికర జాతీయోత్పిత్తి తెలుస్తుంది.

$NNP_{FC}$= కారకాల ధరల్లో స్థూల జాతీయోత్పత్తి - తరుగుదల

$= NNP_{FC}-D$

$= C+I+G+(X-M)+(R-P)-IT+S-D$

- కారకా ధరల్లో నికర జాతీయోత్పత్తినే "జాతీయాదాయం"గా పేర్కొంటారు.

6. తలసరి ఆదాయం :- Percapita Income

- ఒక దేశ జాతీయాదాయాన్ని ఆ దేశ జనాభాతో భాగిస్తే తలసరి ఆదాయం తెలుస్తుంది.

తలసరి ఆదాయం = జాతీయాదాయం / దేశ జనాభా

**నామమాత్రపు జాతీయాదాయం / ప్రస్తుతక ధరల్లో స్థూల జాతీయోత్పత్తి:-**

- ఉత్పత్తి అయిన వస్తుసేవలను వాటి ప్రస్తుత ధరలతో గుణించి వాటి మొత్తాలను కలిపితే వచ్చే దానిని నామమాత్రపు స్థూళ జాతీయోత్పత్తి అంటారు.
- నామమాత్రపు జాతీయాదాయంలో ఏ సంవత్సరంలో జాతీయాదాయాన్ని లెక్కిస్తున్నామో ఆ సంవత్సరంలో ఉత్పత్తి అయిన వస్తుసేవలను అదే సంవత్సరపు మార్కెట్ ధరలతో లెక్కించడం జరుగుతుంది.

ఉదా:- 2012-13లో ఉత్పత్తి అయిన వస్తుసేవలు.

2012 -13 లోని మార్కెట్ ధరలు.

$NI=Q_1P_1+Q_2P_2+Q_3P_3+..........+Q_nP_n$

**వాస్తవిక జాతీయాదాయం:-**

- దీనినే నిజ జాతీయాదాయం/నిలకడధరల్లో/స్థిర ధరల్లో స్థూల జాతీయోత్పత్తి అంటారు.
- ధరలలో వచ్చే మార్పులను తెలుసుకొనుటకు వాస్తవధరల్లో జాతీయాదాయాన్ని లెక్కిస్తారు.
- ఎలాంటి ఒడిదుడుకులు లేని ఒక ఆర్థిక సంవత్సరాన్ని ఆధార సంవత్సరంగా ఎంపిక చేసుకొని ప్రస్తుత ఉత్పత్తిని ఆ ఆధార సంవత్సరపు మార్కెట్ ధరల్లో లెక్కించడాన్ని వాస్తవిక జాతీయాదాయం అంటారు.

ఉదా:- 2012-13 లో ఉత్పత్తి అయిన వస్తుసేవలు

2004 - 05 లోని మార్కెట్ ధరలు

వాస్తవిక జాతీయాదాయం = నామమాత్రపు జాతీయాదాయం / ప్రస్తుత ధరల సూచీ x 100

- దేశంలో జాతీయాదాయాన్ని 3 రకాల పద్ధతుల ద్వారా లెక్కిస్తున్నారు. అవి:-

1. ఉత్పత్తి మదింపు పద్ధతి 2. ఆదాయ మదింపు పద్ధతి 3. వ్యయాల మదింపు పద్ధతి

# 32. బడ్జెట్

- రాబోవు ఆదాయం, చేయబోయే ఖర్చులను గురించి తెలిపే లిఖిత పూర్వక కోశ నివేదికే - బడ్జెట్ అంటారు.
- రాజ్యాంగం ఆర్టికల్ 112 లో బడ్జెట్ అనే పదానికి బదులుగా "వార్షిక ఆదాయ నివేదిక" అని పేర్కొంది.
- సాధారణంగా ప్రభుత్వం ప్రతి ఆర్థిక సంవత్సరానికి (ఏప్రిల్ 01- మార్చి 31) ఒక బడ్జెట్‌ను తయారుచేస్తుంది.
- బడ్జెట్‌లో 2 ముఖ్యాంశాలుంటాయి.

1. ఆదాయం
2. వ్యయం

**బడ్జెట్ రకాలు:-**

**1. కుటుంబ బడ్జెట్:-**

- కుటుంబం యొక్క ఆదాయం :- వేతనాల ద్వారా ఆస్తుల ద్వారా అప్పుల ద్వారా చేబదుళ్ళ ద్వారా వస్తుంది.
- తిండి, బట్టలు, ఇల్లు, విద్య, రవాణా, అప్పుతీర్చుటకై కుటుంబం వ్యయం చేస్తుంది.

**2. పాఠశాల బడ్జెట్:-**

- పాఠశాల యొక్క ఆదాయం - విద్యార్థుల నుండి వసూలు చేసిన రుసుము.
  - ప్రభుత్వం అందించు గ్రాంట్లు.
  - ప్రజల నుండి వసూలు చేసిన విరాళం.
- పాఠశాల యొక్క వ్యయాలు - బోధన, బోధనేతర సిబ్బందికి ఇచ్చే జీతాలు.
  - పుస్తకాలు, కొనుగోళ్ళు.
  - ప్రయోగశాల పరికరాలు

- భవన నిర్మాణాలు, మరమ్మతులు
- ఇతర పాఠశాల యొక్క ఖర్చులు.

**కేంద్ర మరియు రాష్ట్ర బడ్జెట్:-**

- సాధారణంగా బడ్జెట్ అనగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తయారుచేసే బడ్జెట్ .
- ప్రతి సంవత్సరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ యొక్క ఆదాయ వ్యయాలను సరిచూచుటకు బడ్జెట్ తయారుచేస్తాయి.
- కేంద్ర ప్రభుత్వం తయారుచేయు బడ్జెట్ కేంద్ర బడ్జెట్ అంటారు.
- కేంద్ర బడ్జెట్ 2 రకాలు

    **1. సాధారణ బడ్జెట్:-**

    **2. రైల్వే బడ్జెట్:-**

- 12 మాసాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించే బడ్జెట్ - సాధారణ బడ్జెట్
- సాధారణ బడ్జెట్‌ను కేంద్ర ఆర్థికమంత్రి రూపొందించి పార్లమెంటులో సమర్పిస్తాడు.
- రైల్వే బడ్జెట్‌ను రైల్వేశాఖా మంత్రి రూపొందించి సాధారణ బడ్జెట్ కంటేముందుగా పార్లమెంట్‌లో ప్రవేశపెడతాడు.
- 1921 నుండి సాధారణ బడ్జెట్ నుండి రైల్వే బడ్జెట్‌ను వేరుపరిచారు.
- రాష్ట్రాల విధాన సభలలో రాష్ట్ర ఆర్థిక మంత్రులు రాష్ట్ర బడ్జెట్‌లను ప్రవేశపెడతారు.
- రాజకీయ అస్థిరత్వం, ప్రకృతి వైపరిత్యాలు, యుద్ధములాంటివి సంభవించినపుడు సంవత్సర కాలంలో కన్నా తక్కువ వ్యవధికి బడ్జెట్ రూపొందించుకోవాల్సి వస్తుంది. ఇలాంటి బడ్జెట్ ఓట్ ఆన్ అకౌంట్/తాత్కాలిక బడ్జెట్/ మధ్యాంతర బడ్జెట్ అంటారు.
- మొత్తం ఆదాయం, మొత్తం వ్యయం రెండుసమానంగా ఉంటే దానిని సంతులిత బడ్జెట్ అంటారు.
- మొత్తం ఆదాయం, మొత్తం వ్యయం కంటే ఎక్కువగా ఉంటే దానిని మిగులు బడ్జెట్ అంటారు.
- మొత్తం ఆదాయం కంటే మొత్తం వ్యయం ఎక్కువగా ఉంటే దానిని లోటు బడ్జెట్ అంటారు.
- ఆధునిక కాలంలో లోటు బడ్జెట్‌ను రూపొందించడం సర్వసాధారణం.

**వివిధ రకాల లోట్లు:-**

**1. రెవెన్యూ లోటు:-**

రెవెన్యూ వ్యయానికి, రెవెన్యూ ఆదాయానికి మధ్యగల తేడాను రెవెన్యూ లోటు అంటారు.

రెవెన్యూ లోటు = రెవెన్యూ వ్యయం - రెవెన్యూ ఆదాయం

**2. బడ్జెట్ లోటు** :- మొత్తం వ్యయానికి, మొత్తం రాబడికి మధ్యగల తేడాను బడ్జెట్‌లోటు అంటారు.

బడ్జెట్ లోటు = మొత్తం వ్యయం - మొత్తం రాబడి

**3. ద్రవ్యలోటు** :- బడ్జెట్ లోటుకి మార్కెట్ ఋణాలు కలుపగా ద్రవ్యలోటు వస్తుంది.

ద్రవ్యలోటు/కోశలోటు = బడ్జెట్ లోటు + మార్కెట్ ఋణాలు

**4. ప్రాథమిక లోటు:-** కోశలోటునుండి వడ్డీ చెల్లింపులను మినహాయించగా ప్రాథమిక లోటు వస్తుంది.

ప్రాథమిక లోటు = విత్తలోటు - వడ్డీ చెల్లింపుట

# 33. ద్రవ్యము

- ఆర్థిక వ్యవస్థలో, ప్రజల జీవన విధానంలో ద్రవ్యం ప్రముఖ పాత్ర నిర్వహిస్తుంది.
- ద్రవ్యం ఆవిర్భవించక ముందు సమాజంలోని ప్రజలు వస్తువులను వస్తువులను మార్పిడి చేస్తుండేవారు. ఇలాంటి ప్రత్యక్ష మార్పడి విధానాన్ని "బార్టర్ పద్ధతి" లేదా "వస్తు మార్పిడి పద్ధతి" అంటారు.
- వర్తక వ్యవహారాలు పెరిగిన కొద్దీ వస్తుమార్పిడి పద్ధతి చాలా కష్టముగాను, ఆచరణలో అ సౌకర్యముగాను ఉండేది.

**ద్రవ్య ఆవిర్భావం:-**

- వస్తుమార్పిడి పద్ధతిలోని సమస్యలను అధిగమించడానికి ద్రవ్యమనే ఒక ఉమ్మడి కొలమున ప్రవేశపెట్టబడెను.
- "రోమ్ దేవత" "జనోమానేటా" అనే లాటిన్ పదం నుండి అనే పదం ఉత్పన్నం అయింది.
- ద్రవ్య పరిణామ క్రమం:- వస్తురూప ద్రవ్యం - లోహ ద్రవ్యం - కాగితపు ద్రవ్యం.
- రోమన్‌ల కాలంలో ప్రజలు 'బిసాంత్' అను బంగారు నాణాన్ని ఉపయోగించారు.
- మన దేశంలో మౌర్యుల కాలంలో 'పణ' అనే వెండి నాణెమును ప్రజలు ద్రవ్యంగా ఉపయోగించారు.
- ప్రస్తుత కాలంలో వస్తుసేవలకు మూల్యంగా చెల్లించడానికి అందరూ ద్రవ్యాన్ని ఉపయోగిస్తున్నారు.
- ద్రవ్యం యొక్క అతిముఖ్య లక్షణం - ప్రజలందరిచేత అంగీకరించబడటం.

**ద్రవ్యం - విధులు:- ఇవి 4 రకాలు.**

1. వినిమయ మాధ్యమం:- ప్రజలు ద్రవ్యాన్ని వస్తుసేవల అమ్మకాలు, కొనుగోలులో మాధ్యమంగా ఉపయోగిస్తారు.

- ద్రవ్యం యొక్క అతిముఖ్యమైన విధి - వినిమయ మాధ్యమం.

2. విలువల కొలమానం:-

- వస్తుసేవల యొక్క విలువలకు కొలమానంగా ద్రవ్యం వ్యవహరిస్తుంది.
- వస్తువు యొక్క విలువను ద్రవ్యరూపంలో చెప్పడాన్ని 'ధర' అంటారు.

3. విలువ నిధి:-

- వస్తుసేవల విలువను నశించిపోకుండా ద్రవ్యరూపంలో నిల్వచేసుకోవడం సాధ్యమవుతుంది.

4. వాయిదా చెల్లింపుల ప్రమాణం:-

- చెల్లింపులను వాయిదా వేసి, ద్రవ్యరూపంలో చెల్లింపులను లెక్కించడానికి ద్రవ్యం ఉపకరిస్తుంది. ఋణాలు ఇచ్చిపుచ్చుకోడానికి ద్రవ్యం ఉపకరిస్తుంది.

**ద్రవ్యం - వర్గీకరణ:-**

చట్టపరమైన స్థాయిన బట్టీ ద్రవ్యం - 2 రకాలు.

**1. న్యాయాత్మకమైన టెండర్ ద్రవ్యం / చట్టబద్ధమైన టెండర్ ద్రవ్యం:-**

- ఆర్.బి.ఐ. కేంద్రప్రభుత్వం చేత జారీ చేయబడు ద్రవ్యాన్ని న్యాయాత్మకమైన టెండర్ ద్రవ్యం అంటారు.

ఉదా:- కరెన్సీ నోట్లు, నాణెములు.

- దీనిని చెల్లింపుల మాధ్యమంగా అందరూ ఖచ్చితంగా అంగీకరించాలి.

**2. ఐచ్ఛిక ద్రవ్యము:-**

- చట్టబద్ధత లేనప్పటికీ ప్రజల విశ్వాసం, నమ్మకం మీద ఆధారపడి ద్రవ్యానికి బదులుగా ద్రవ్యం నిర్వహించు విధులు నిర్వహించే దానిని ఐచ్ఛిక / ఇచ్ఛాపూర్వక ద్రవ్యం అంటారు.
- దీనినే సమీప ద్రవ్యం / దగ్గర ద్రవ్యం అంటారు.
- దీనిని బ్యాంక్‌ల జారీచేస్తాయి. కనుక 'బ్యాంక్ ద్రవ్యం' అనికూడాక పిలుస్తారు.

ఉదా:- చెక్కులు, డ్రాఫ్టులు, బాండులు, డిబెంచర్లు, బ్యాంక్ క్రెడిట్ కార్డులు, బిల్ ఆఫ్ ఎక్సేంజ్‌లు, హుండీలు మొదలగునవి.

**చెక్కులు:-** ఖాతాదారుడు తను జమకట్టిన సొమ్ము నుండి తనకు గానీ, తను చెప్పిన వ్యక్తికి గానీ కొంత సొమ్మును జారీచేయమని చెప్పే ఆజ్ఞయే చెక్కు.

**డ్రాఫ్టులు:-** వ్యక్తులు, సంస్థలు కోరిన విధముగా వారి నుండి కొంత సొమ్మును, కొంత కమీషన్‌ను తీసుకొని డ్రాఫ్టులు జారీచేస్తాయి.

**బాండులు:-** కొంత నిర్ణీత కాలానికి, నిర్ణీత రేటుతో తిరిగి చెల్లిస్తానని వాగ్దానము చేసి తీసి ఇవ్వబడే ఋణపత్రాన్నే 'బాండు' అంటారు.

- వీటిని బ్యాంక్‌లో తాకట్టుపెట్టి ఋణాలను తెచ్చుకోవచ్చు.

**డిబెంచర్లు:-** ఇవి కూడా బాండ్లలాంటివే..............

- కంపెనీలు, సంస్థలు నిర్ణీత వడ్డీ రేటును చెల్లిస్తామని ఇచ్చే వాగ్దానపు ఋణపత్రాన్నే డిబెంచరు అంటారు.

క్రెడిట్ కార్డులు: వస్తుసేవల కొనుగోలులో ఖాతాదారుడు ద్రవ్య లేకుండా లావాదేవీలు జరపడానికి ఉపయోగపడే క్రెడిట్ కార్డులు.

**క్రెడిడ్ కార్డులు :-**

వస్తుసేవల కొనుగోలులో ఖతాదారుడు ద్రవ్యం లేకుండా లావదేవీలు జరపడానికి ఉపయోగపడేవే క్రెడిట్ కార్డులు.

**బిల్ ఆఫ్ ఎక్సేంజీలు:-**

అమ్మకందార్లు, కొనుగోలు దార్ల మధ్య వస్తుసేవలు మార్పిడి జరిగినపుడు ద్రవ్యం మార్పిడి జరగకుండా బిల్లు మార్పిడి జరుగుతుంది. అనగా కొనుగోలుదారుడు ద్రవ్యం ఇవ్వకుండా సంతకం చేసిన బిల్‌ను అమ్మకందారునికి పంపుతాడు. అమ్మకందారుడు తనకు డబ్బు అవసరం అయినపుడు ఆ బిల్‌ను బ్యాంక్‌లో జమపరిచి కొంత డిస్కౌంటుతో ముందుగా సొమ్మును పొందవచ్చు.

హుండీలు:- హుండీ అనగా వసూలు చేయుట అని అర్థం.

- ప్రాంతీయ భాషలో గానీ, జాతీయ భాషలో,గానీ రాయబడిన బిల్ ఆఫ్ ఎక్ఛేంజ్‌లనే హుండీలు అంటారు.

# 34. బ్యాంకింగ్

- ప్రజల నుండి డిపాజిట్లు రూపంలో ద్రవ్యం స్వీకరించడం. వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు మొదలైన వారికి ఆక డిపాజిట్ మొత్తం నుండి రుణాలు మంజూరు చేయడం జరిపే వ్యాపార కార్యకలాపమే 'బ్యాంకింగ్'.

ఆధునిక బ్యాంకింగ్‌కు పూర్వీకులు - 1. వర్తకులు
2. వడ్డీ వ్యాపారస్థులు
3. స్వర్ణకారులు

కోరినవెంటనే గానీ, మరొక సమయంలో గానీ చెక్కు, డ్రాఫ్టు, ఆర్డర్ ద్వారాగానీ, మరో విధంగా గానీ తిరిగి చెల్లించే మీ ప్రజల నుంచి ద్రవ్య డిపాజిటిట్లను స్వీకరించి, వాటిని రుణాలు ఇవ్వటానికి గానీ, పెట్టుబడి కోసం గానీ వినియోగించడం అనే బ్యాంకింగ్ వ్యాపారాన్ని నిర్వహించేది 'బ్యాంకింగ్ కంపెనీ'.

బ్యాంకింగ్ రెగ్యులేటింగ్ యాక్ట్ - 1949

**వాణిజ్య బ్యాంకల విధులు:-** వాణిజ్య బ్యాంక్‌లు నిర్వహించు విధులను 2 రకాలుగా వర్గీకరించవచ్చు.

ఎ. ప్రాథమిక విధులు

బి. అనుషంగిక విధులు

**ఎ. ప్రాథమిక విధులు:-** ఇవి 2 రకాలు

1. డిపాజిట్ల స్వీకరణ

2. ఋణాలు, అడ్వాన్సులు చెల్లించుట

**1. డిపాజిట్ల స్వీకరణ:-** వాణిజ్య బ్యాంక్‌లు 2 రకాలైన డిపాజిట్లను స్వీకరిస్తాయి. అవి:-

1. డిమాండ్ డిపాజిట్లు:- ఏ విధమైన ముందస్తు నోటీసు లేకుండా అడిగిన వెంటనే తిరిగి చెల్లించవలసిన డిపాజిట్లు. ఇవి 2 రకాలు:-

ఎ. సేవింగ్ డిపాజిట్లు/ పొదపు డిపాజిట్లు: ప్రజలు ఈ ఖాతాలో సొమ్మును ఎపుడయిన జమచేయవచ్చు ఎప్పుడైనా ఉపసంహరించవచ్చు.

- చిన్న వ్యాపారస్తులు, వేతనం పొందే ఉద్యోగులు, చేతి వృత్తుల వారు మొదలుగువారికి ఈ రకమైన ఖాతా చాలా సౌకర్యంగా ఉంటాయి.
- డిపాజిట్ల మీద వార్షిక వడ్డీ సుమారు 4% గా ఇతర డిపాజిట్లతో పోలిస్తే తక్కువ ఉంటాయి.

బి. కరెంటు డిపాజిట్లు : - సాధారణంగా ఈ ఖాతాలను అధికమొత్తాలను తరచూ జమలేని ఉపసహరించే వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలు ఉపయోగించుకుంటారు.

- ఈ డిపాజిట్ల మీద బ్యాంకులు వడ్డీ చెల్లించవు. పైగా వారి నుండి సేవా రుసుం వసూలు చేస్తాయి.

**2. కాల పరిమితి డిపాజిట్లు:-** కోరిన వెంటనే తిరిగి చెల్లించనవసరం లేని డిపాజిట్లు ఇది వాటి కాలపరిమితి ముగిసిన తర్వాత మాత్రమే చెల్లించబడే డిపాజిట్లు.

ఇవి 2 రకాలు.

ఎ. కాలపరిమితి డిపాజిట్లు / నిర్ణీత డిపాజిట్లు / : -

- ఒక నిర్ణీత కాలవ్యవధికి బ్యాంక్‌లో డిపాజిట్‌చేయబడతాయి.
- ఈ డిపాజిట్‌ల కనీస కాల పరిమితి - 45 రోజులు.
- డిపాజిట్ కాలాన్ని బట్టి వడ్డీ రేటు సం॥నికి 6-12 % వరకు ఉంటుంది.
- సేవింగ్ డిపాజిట్లపై కంటే నిర్ణీత డిపాజిట్లపై వడ్డీ ఎక్కువ.

బి. రికరింగ్ / సంచిత డిపాజిట్లు:-

- ఒకే మారు పెద్దమొత్తంలో పొదుపు చేయలేని వారికి ఈ డిపాజిట్లు చాలా సౌకర్యంగా ఉంటాయి.
- ఈ ఖాతాలో ప్రతినెల కొంతమొత్తాన్ని ఒక సం॥కాలానికి లేదా కొన్ని సం॥లకు జమచేయవచ్చు.
- రికరింగ్ డిపాజిట్లపై వడ్డీరేటు సేవింగ్ డిపాజిట్లు కంటే ఎక్కువ నిర్ణీత డిపాజిట్ కంటే తక్కువ.

**2. రుణాలు, అడ్వాన్స్‌లు చెల్లించుట:-**

- వాణిజ్య బ్యాంకులు ప్రజల నుండి సేకరించిన డిపాజిట్లలో కేంద్రబ్యాంక్ నిబంధనకు, సూచనలు మేరకు కొంతభాగాన్ని మినహాయించి మిగిలిన మొత్తాన్ని వివిధ వర్గాల వారికి ఋణాలు, అడ్వాన్స్‌లు చెల్లిస్తుంది.
- ఇవి వివిధ రకాలుగా చెల్లిస్తుంది.

**1. డిమాండ్ రుణాలు / కాల్ రుణాలు / పిలుపు రుణాలు:-**

- బ్యాంక్ కోరి వెంటనే తిరిగి చెల్లించవలసిన రుణం డిమాండ్ రుణం.
- ఇవి ఒకరోజు లేదా కొన్ని రోజుల కాలానికి చెల్లించబడతాయి.
- సాధారణంగా వీటిని ఇతర వాణిజ్య బ్యాంక్‌కు విత్త సంస్థలకు ఇవ్వడం జరుగుతుంది.

**2. స్వల్పకాలిక రుణాలు:-**

- ఒక నిర్దిష్టమైన కాలపరిమితికి ఈ ఋణాలు చెల్లించబడతాయి.
- ఏదైనా సెక్యూరిటీ ఉంచుకునే ఈ రుణాలను చెల్లించడం జరుగుతుంది.

**3. నగదు జమలు / నగదు రుణం:-**

- హామి చూపిన వ్యక్తులను బ్యాంక్ నగదు ఋణం ఇస్తుంది.
- అయితే బ్యాంక్ మంజూరు చేసినా మొత్తం రుణాన్ని అంతా ఒకేసారి ఇవ్వదు. కానీ తమకు అవసరమైనపుడు ఖాతాదారుడు బ్యాంక్ నుండి ద్రవ్యాన్ని తీసుకోవచ్చు.
- ఋణం తీసుకున్న ఖాతాదారుడు తాను ఉపయోగించుకున్న సొమ్ముకు మాత్రమే వడ్డీ చెల్లిస్తాడు.

**4. ఓవర్ డ్రాఫ్ట్:-**

- ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం కరెంటు ఖాతాదారుకు మాత్రమే ఉంటుంది.
- ఖాతాదారుడు తన ఖాతాలో వున్న సొమ్ముకంటే ఎక్కువ మొత్తాన్ని బ్యాంక్ నుండి పొందటాన్నే ఓవర్ డ్రాఫ్ట్ అంటారు.

**5. వినిమయ బిల్లులను డిస్కౌంట్ చేయడం:-**

- పరపతి ప్రాతిపదికన విక్రమయం జరిపినపుడు కొనుగోలు దారుడు అమ్మకం దారునికి రాతపూర్వక ఇచ్చిన హామిని వినిమయ బిల్లు/ Bill Of Exchage అంటారు.
- ఈ బిల్లును కలిగివున్న అమ్మకం దారుడు ద్రవ్యం అవసరం అయినపుడు వాణిజ్య బ్యాంకులలో ఆ బిల్లు విలువలో కొంత మొత్తాన్ని తగ్గించుకొని మిగిలిన మొత్తాన్ని అమ్మకందారుడు పొందుతాడు. దీనినే బిల్లుల డిస్కౌంట్ అంటారు.

**బి. అనుషంగిక విధులు:-**

ఇవి 2 రకాలు:-

1. ఏజెన్సీ విధులు:-
2. సాధారణ ప్రజోపయోగ విధులు:-

**1. ఏజెన్సీ విధులు:-**

- తమ ఖాతాదారులకు సంబంధించిన చెక్కులు, డ్రాఫ్టులను ఇతర బ్యాంక్‌ల నుంచి వసూలుచేస్తాయి.
- ఖాతాదారుల తరుపున భీమా ప్రీమియంలు, ఆదాయ పన్నులు రిటర్న్ ఇతర చందాలు చెల్లిస్తాయి.
- ఖాతాదారులకు రావలసిన వడ్డీలు / డివిడెండ్‌ను వసూలు చేస్తాయి.

**2. సాధారణ ప్రజోపయోగ విధులు:-**

- లాకర్ సౌకర్యం
- పరపతి లేఖలు జారీ చేస్తాయి.
- ఖాతాదారుల తరుపు రిఫరీగా వ్యవహరిస్తుంది.
- ఎ.టి.యం. సౌకర్యం కల్పిస్తాయి.

**సహకార, గ్రామీణ బ్యాంక్‌లు:-**

- సహకార, గ్రామీణ బ్యాంక్‌ల ముఖ్య ఆశయం రైతుల ఆర్థిక అవసరాలు తీర్చుటకు వారికి ఋణ సహాయం చేయటం.
- రైతులకు 3 రకాలు ఋణాలు అసవరమవుతాయి అవి:-

1. స్వల్పకాలిక ఋణాలు:-
2. మధ్యకాలిక ఋణాలు:-
3. దీర్ఘకాలిక ఋణాలు:-

**1. స్వల్పకాలిక ఋణాలు:-**

ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు, మొదలగు కొనుటకు ఒక పంటకు గానీ ఒక సంవత్సర కాలానికి గానీ తీసుకునే ఋణాలు.

**2. మధ్యకాలిక ఋణాలు:-**

పశువులు, ఇతర వ్యవసాయ పనిముట్లు కొనుటకు 1-5 సం॥ల వరకు మధ్యకాల ఋణాలు అవసరమగును.

**3. దీర్ఘకాలిక ఋణాలు:-**

ట్రాక్టర్లు, ఆయిల్ ఇంజన్లు, ఎలక్ట్రిక్ మోటార్లు మొదలగు కొనుటకు లేదా పాత ఋణాలను తీర్చుటకు లేదా భూమిపై కొన్ని శాశ్వతమైన అభివృద్ధి పనులు చేయుటకు ఈ ఋణం అవసరం అవుతుంది.

- వీటి కాల పరిమితి 5-10 సం॥లు
- స్వల్ప కాలిక, మధ్యకాలిక ఋణాల కంటేదీర్ఘకాల ఋణాలలో అప్పు ఇచ్చే సొమ్ము ఎక్కువ ఉంటుంది.
- భారతదేశంలో వ్యవసాయక ఋణాల నిచ్చుటలో సహకార సంస్థలు, భూ అభివృద్ధి బ్యాంక్‌లు ముఖ్యమైన ఏజెన్సీలు.
- సహకార సంస్థలు స్వల్పకాల, మధ్యకాల ఋణాలను ఇస్తాయి.
- భూ అభివృద్ధి బ్యాంక్‌లు దీర్ఘకాలిక ఋణాలనిస్తాయి.
- సహకార సంస్థలు 3 అంచెలుగా పనిచేస్తాయి.
- భూమి అభివృద్ధి బ్యాంక్‌లు 2 అంచెలుగా పనిచేస్తాయి.

**సహకార సంస్థల అంచెలు:-**

**1. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు:-**

- సహకార వ్యవస్థలో ఇది దిగువ అంచెతో మొదటి అంటే
- బలహీన వర్గాలైన చిన్న సన్నకారు రైతులకు ఇవి రుణాలు ఇస్తాయి.
- ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల గ్రామీణ ప్రజలకు ప్రత్యేక ఋణాలు ఇస్తాయి.
- ఒక గ్రామానికి గానీ లేదా కొన్ని గ్రామాలను కలిపి గానీ ఒక సహకార సంఘం ఉంటుంది.

**2. జిల్లా సహకార బ్యాంక్‌లు:-**

- సహకార వ్యవస్థలు ఇదిమధ్య అంచె.
- వీటిని కేంద్ర సహకారం బ్యాంక్‌లు అని అంటారు.
- ఈ బ్యాంక్‌ల సాధారణంగా జిల్లాకు ఒకటి గానీ, ఒకటి కంటే ఎక్కువగానీ ఉండవచ్చు.
- కేంద్ర సహకార బ్యాంక్‌లు ప్రాథమిక సహకార సంఘాలకు ఋణాలిస్తాయి.
- కేంద్ర సహకార బ్యాంక్‌లు ప్రాథమిక సహకార సంఘాలకు రాష్ట్ర సహకారా బ్యాంక్‌లకు సంధానకర్తలుగాక వ్యవహరిస్తాయి.

**3. రాష్ట్ర సహకార బ్యాంక్‌లు:-**

- ఇవి రాష్ట్రస్థాయిలో పనిచేస్తాయి. ఇవి ఎగువ అంచె లేదా మూడవ అంచె.
- వీటిని సహకార వ్యవస్థలో బ్యాంక్ అని కూడా అంటారు.
- ఇవి కేంద్ర సహకార బ్యాంక్‌లకు నిధులను సమకూర్చి వాటిని పర్యవేక్షించుట చేస్తాయి.
- తమకు ఋణాల నిచ్చే రిజర్వుబ్యాంక్ నాబార్డులకు ఒక వైపు, తమ నుండి నిధులు పొందే కేంద్ర సహకార బ్యాంక్‌లకు, ప్రాథమిక సహకారం సంఘాలకు మరొక వైపు సంధాన కర్తలుగా పనిచేస్తాయి.

**భూమి అభివృద్ధి బ్యాంక్‌లు:**

ఇవి 2 అంచెలలో పనిచేస్తాయి.

1. ప్రాధమిక భూమి, అభివృద్ధి బ్యాంక్‌లు:-

2. రాష్ట్ర భూ అభివృద్ధి బ్యాంక్‌లు:-

**1. ప్రాధమిక భూమి అభివృద్ధి బ్యాంక్‌లు:-**

- ఇవి గ్రామీణ ప్రజలకు దీర్ఘకాలిక ఋణాలను ఇస్తాయి.
- ఇవి జిల్లాస్థాయిలో పనిచేస్తాయి
- వీటికి ద్రవ్యము రాష్ట్ర భూ అభివృద్ధి బ్యాంక్‌లు మరియు ప్రభుత్వాలు నుండి లభిస్తుంది.

**2. రాష్ట్ర భూ అభివృద్ధి బ్యాంక్‌లు:-**

ఇది రాష్ట్ర స్థాయిలో ఉంటాయి ప్రాధమిక అభివృద్ధి బ్యాంకులకు ఆర్థిక సహాయం చేయటమే వీటి లక్ష్యం

**ప్రాంతీయ గ్రామీణ బ్యాంక్‌లు :-** RRB'S

- నరసింహం కమిటి సలహాపై 1975 అక్టోబర్ 2 న RRB'S ను ఏర్పాటు చేసారు
- ప్రాంతీయ గ్రామీణ బ్యాంక్‌ల నిర్ణీత ప్రాంతాలకు పరిమితమై గ్రామీణ ప్రజల కోసం ఏర్పాటు చేయబడినది.
- గ్రామీణ బ్యాంక్‌లు ఏదైనా ఒక వాణిజ్య బ్యాంక్‌చే స్పాన్సర్ చేయబడతాయి.
- వడ్డీ వ్యాపారుల నుండి రైతులను కాపాడటానికి గ్రామీణ బ్యాంక్‌లు నెలకొల్పబడ్డాయి.
- వాణిజ్య బ్యాంక్‌లతో పోలిస్తే వీటిలో వడ్డీరేటు తక్కువ

**కేంద్రబ్యాంక్**

- భారతదేశంలో కేంద్రబ్యాంక్ - భారతీయ రిజర్వ్‌బ్యాంక్ (RBI)
- RBI 1935 ఏప్రిల్ 01 న ఏర్పాటు అయ్యింది.
- 1949 జూన్ 01 న RBI జాతీయం చేయబడింది
- RBI భారతదేశానికి అత్యున్నతమైన బ్యాంక్. ఇది దేశంలో ద్రవ్యవిధానాన్ని సమీక్షిస్తుంది.

**RBI - విధులు:-**

1. కరెన్సీ నోట్లు జారీ చేయుట :-

- Z-1000/- నోట్ల వరకు అన్ని కరెన్సీ నోట్లను జారీ చేస్తుంది
- కరెన్సీ ముద్రణలో కి ఏకస్వామ్య అధికారం కలదు.
- ఒక్క రూపాయి నోటు, నాణెం మరియు దిగువ నాణెములను భారత ఆర్థిక మంత్రిత్వశాఖ జారీ చేయును.

2. ప్రభుత్వ బ్యాంక్ :-

- ప్రభుత్వానికి బ్యాంకర్‌గా పనిచేస్తుంది.
- ప్రభుత్వానికి ప్రతినిధిగా, సలహాదారుగా కూడా వ్యవహరిస్తుంది.

3. బ్యాంక్‌లకు బ్యాంక్ :-

- RBI కి ఇతర వాణిజ్య బ్యాంక్‌లను నియంత్రించు అధికారం కలదు. అదే విధంగా ఎప్పటికపుడు వీటిని తనిఖీ చేస్తూ కొన్ని నియమనిబంధనలను విధిస్తుంది.

4. విదేశీ మారక నిల్వల సంరక్షణ కర్త:-

- విదేశీ మారక నిల్వలకు సంరక్షణ కర్తగా వ్యవహరిస్తూ రూపాయి బాహ్య విలువను నిర్వహించును.

5. పరపతి నియంత్రణ :-

- వ్యాపార బ్యాంకులిచ్చే పరపతిని నియంత్రించుటయే రిజర్వ్‌బ్యాంక్ ముఖ్య విధి.
- వాణిజ్య బ్యాంక్‌లు వివిధ రంగాలకు ఇచ్చే అప్పు పరిమాణం, వడ్డీరేట్లను నిర్ణయిస్తుంది.

6. ఇరత విధులు

- RBI గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వివిధ బ్యాంక్‌ల శాఖల పెంపుదలకై ప్రణాళికలను తయారు చేస్తుంది.
- నిర్దిష్ట వ్యక్తుల కోసం ఇందులో భాగంగా పారిశ్రామిక రంగ అభివృద్ధికి IDBI ని వ్యవసాయ రంగ అభివృద్ధికి NABARD వంటి ప్రత్యేక ఏజెన్సీలను నెలకొల్పింది.

# 35. ఆర్థిక వృద్ధి - ఆర్థికాభివృద్ధి

★ **ఆర్థిక పెరుగుదల :**

★ ఒక నిర్ణీత కాలంలో వస్తువుల ఉత్పత్తి పరిమాణంలో గణాత్మకమైన పెరుగుదల కనిపిస్తే దానిని ఆర్థిక పెరుగదల అంటారు.

★ ఆర్థిక పెరుగదల సమర్థవంతమైన వ్యవస్థలు, సాంకేతిక నైపుణ్యత ద్వారా సాధించవచ్చు.

★ **ఆర్థికాభివృద్ధి :** ఆర్థిక పెరుగదలతో పాటు సంస్థాగత మార్పులను కూడా కోరుతుంది ఆర్థికాభివృద్ధి.

★ పునః పంపిణీ కూడిన పెరుగుదలే ఆర్థికాభివృద్ధి

★ అభివృద్ధి సంపద మరియు సంక్షేమమును గురించి చెప్పును.

★ సంపద, సంక్షేమము యొక్క సూచికలే ఆర్థికాభివృద్ధి సూచికలు

★ గణాత్మక పెరుగదల, గుణాత్మక అభివృద్ధిని ఆర్థికాభివృద్ధి అంటారు.

★ **ఆర్థికాభివృద్ధి సూచికలు :**

(ఎ) ఆర్థిక సూచికలు

(బి) సాంఘిక, మరియు జనాభా సూచికలు

★ **ఆర్థిక సూచికలు :**

(ఎ) తలసరి ఆదాయంలో పెరుగుదల

(బి) వాస్తవ జాతీయ ఆదాయంలో నిలకడ గల పెరుగుదల

(సి) పేదరిక స్థానంలో తగ్గుదల

(డి) ఉపాధిలో పెరుగుదల

(ఇ) ఆదాయ అసమానతలో తగ్గుదల

★ **సాంఘిక మరియు జనాభా సూచికలు :**

(ఎ) అక్షరాస్యత రేటులో పెరుగుదల

(బి) నగరీకరణ అభివృద్ధి

(సి) జనన రేటు తగ్గుట (లేక) తక్కువ జనన రేటు

(డి) తక్కువ మరణ రేటు

(ఇ) శిశు మరణ రేట్లు తగ్గుదల

(ఎఫ్) ఆయుఃప్రమాణము పెరుగుదల

★ తలసరి ఆదాయం = జాతీయాదాయం ÷ జనాభా

★ $$\text{వాస్తవ తలసరి ఆదాయం} = \frac{\text{స్థిర ధరలతో జాతీయాదాయము}}{\text{జనాభా}}$$

★ ఆహారమిచ్చిన శక్తిని కేలరీలలో కొలుస్తారు.

★ ప్రామాణిక శక్తినివ్వగల రోజు వారీ కనీస ఆహారమును కొనుటకు అవసరమైన ఆదాయం లేక వ్యయము రూపములో దారిద్ర్యరేఖను నిర్వచింపవచ్చు.

★ $$\text{అక్షరాస్యత రేటు} = \frac{\text{అక్షరాస్యులైన మొత్తము ప్రజల సంఖ్య}}{\text{ఏడు సంవత్సరాల వయస్సు పైబడిన మొత్తం జనాభా}} \times 100$$

★ శిశువుకు మొదటి గురువు తల్లి.

★ స్త్రీ అక్షరాస్యత ఆర్థికావృద్ధిని మరింత సూచిస్తుంది.

★ దేశంలో ఎక్కువ మంది ప్రజలు నగరాలలోను, పట్టణాలలోను నివసించుటకు వచ్చుటయే నగరీకరణ.

★ తక్కువ జననరేటుమ సాధించుటకు కుటుంబ సంక్షేమము ఒక మార్గము

★ గ్రామాలలో, గిరిజన ప్రాంతాలలో వైద్య, ఆరోగ్య సౌకర్యాలు మరణరేట్లను తగ్గించును.

★ 2001 – ప్రతి 1000 మందికి

| | | | |
|---|---|---|---|
| | జననరేటు | – | 26.1 |
| | మరణరేటు | – | 8.7 |
| జీవన ప్రమాణః | పురుషులు | – | 60.4 |
| | స్త్రీలు | – | 61.8 |
| | మొత్తం | – | 61.1 |
| అక్షరాస్యతశాతం | పురుషులు | – | 75.85 |
| | స్త్రీలు | – | 54.16 |
| | మొత్తం | | 65.38 |

# 36. భారతదేశ ఆర్థిక వ్యవస్థ

వ్యవసాయ ప్రాధాన్యం :

★ భారతదేశంలో స్వయం సంపూర్ణ సామూహిక ఆర్థికవ్యవస్థలో కూడిన గణతంత్ర రాజ్యాలు బ్రిటీషువాళ్లు రాకపూర్వం ఉండేవి.

★ గ్రామ ప్రజలు మూడు వర్గాలు :

(1) వ్యవసాయ దారులు,

(2) వృత్తిపనివాళ్లు – దాసులు,

(3) గ్రామాధికారులు.

★ భారతదేశ ఎగుమతులలో ముఖ్యమైనవి. పట్టువస్త్రాలు, శిల్పాలు, కుంకుమపువ్వు, సుగంధ ద్రవ్యాలు, నీలి, ఊదా సాంద్రకాలు, నల్లమందు మునాంబరం.

★ రంగులలో భిన్నత్వాన్ని కనబరచేందుకు ఉపయోగించే సాంద్రకాలు నీలి, ఊద సాంద్రకాలు.

★ నల్లమందు, మునాంబరలు ఔషధాల తయ్యారీకి కోసం కలుపుతారు.

★ మునాంబరంను అతి మధురం లేదా లైకోరైస్ అంటారు.

★ 17, 18 శతాబ్దాలలో భారతదేశ వస్తువులను కొనుగోలువేసే దేశాలలో యూరపుదేశాలు అగ్రస్థానంలో ఉండేవి.

★ 1757లో ఈస్టిండియా కంపెనీ రాజకీయధికారాన్ని చేజిక్కించుకొన్నది.

★ 1857 సిపాయి తిరుగుబాటు తర్వాత భారతదేశంలో బ్రిటీషు పాలనను నెలకోల్పే కార్యక్రమాన్ని పూర్తి చేసింది.

★ పారిశ్రామిక విప్లవం ఇంగ్లాడులో ప్రారంభమైంది.

★ పారిశ్రామిక విప్లవం 1780–1820.

★ పారిశ్రామిక విప్లవ ఫలితం యంత్రాల ద్వారా తయారైన వస్తువులకు డిమాండ్ పెరిగింది.

★ డి.ఆర్.గాడ్గిల్ బ్రిటీషువారి దోపిడిని ఆర్థిక పీల్చివేత లేదా ఎకనామిక్ డ్రైన్‌గా వర్ణించారు.

★ దాదాబాయి నౌరోజీ బ్రిటీషువారి దోపిడిని ఆర్థిక సంపద కొల్లగొట్టడం (ఎక్‌నామిక్ ప్లండర్)గానూ వర్ణించారు.

స్వాతంత్ర్యానంతరం భారత ఆర్థిక వ్యవస్థ :

★ 1951లో 70% మందికి వ్యవసాయమె ఆధారం.

★ గ్రామ జనాభ 82.7%.

★ పట్టణ జనాభ 17.3%

★ 5 లక్షల కంటే ఎక్కువ జనాభ ఉన్న పట్టణాలు 8.

అవ్యవస్థీకృత రంగాలు :

★ కుటీర, చిన్నతరహా, అల్ప (లైట్) పరిశ్రమలు. చేతిపనులు, వృత్తి కళాకారులు, ఖాదీ, చేనేత, బీడీల తయారీ, అగరబత్తీల తయారీ, చేతికాగితం.

**వ్యవస్థీకృత రంగాలు :**

★ ఒక నిర్వచనీయమైన పద్ధతిలో ఉత్పత్తి, ఉపాధి కల్పనలున్న భారీ పరిశ్రమ, వ్యవసాయ రంగాలను వ్యవస్థీకృత రంగంగా చెప్పవచ్చు. వాహనాలు, రసాయనాలు, యంత్ర పరికరాలు, ఇంజనీరు వస్తువులు, టీ.వి. కంప్యూటర్ ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ మొదలైనవి.

**వర్షాధారం :**

★ భారతదేశ వ్యవసాయరంగం ప్రధానంగా వర్షపునీటి మీద ఆధారపడి ఉంది.

★ జూన్-సెప్టెంబరు మాసాల మధ్య వచ్చే నైఋతి ఋతుపవనాలే వ్యవసాయరంగానికి అవసరమైన వర్షాలు ఇస్తున్నాయి.

★ ఆహార పంటలు వరి, గోధుమ, మొక్కజొన్న, జొన్న.

★ వరి అధికంగా పండించే రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు.

**పంటలు పండించే కాలాలు :**

1. ఖరీప్, 2. రబీ, 3. వేసవి.

ఖరీప్ కాలంలో : వరి, జొన్న, మొక్కజొన్న

రబీపంటలు : గోధుమ, జొన్న, మొక్కజొన్న, పప్పుధాన్యాలు.

వేసవి పంటలు : వరి, మొక్కజొన్న, వేరుశెనగ.

**గ్రామీణ - పట్టణ జనాభా :**

★ అధిక సంఖ్యలో పట్టణాల పెరుగుదల పట్టణీకరణను సూచిస్తుంది.

★ పట్టణీకరణ లేదా అర్బనైజేషన్.

★ 2001 ప్రకారం గ్రామీణ జనాభా 72.22%

పట్టణ జనాభా 27.78%

అక్షరాస్యత 65.38%

**భూమి పంపిణీలో అసమానత :**

★ భూస్వామ్య వర్గాలు 1. జమీందారి వ్యవస్థ, 2. మహల్వారీ వ్యవస్థ, 3. రైత్వారీ వ్యవస్థ.

★ లార్డ్ కార్న్‌వాలీస్ ప్రోత్సాహంతో ఈస్టిండియా కంపెనీ అప్పటి వరకు ఉన్న సుంకర్లను భూ యజమానులుగాను, నిజమైన భూయజమానిలను కౌలుదార్లుగాసూ మార్చింది. ఇది అప్పటి జమిందారీ వ్యవస్థ.

★ బ్రిటీషు పాలనలో ముఖ్యమైన భూ ఐదంబడికలు. (1) మహల్వారీ వ్యవస్థ, (2) రైత్వారీ వ్యవస్థ.

★ మహల్వారీ వ్యవస్థలో భూమి ఒక చిన్న కుటుంబాల సమూహానికి చెంది ఉంటుంది. ప్రభుత్వానికి పన్ను కట్టవలసిన భాద్యత వీరిదే.

★ రైత్వారీ పద్ధతిలో భూమి విడివిడి వ్యక్తులకు చెంది ఉంటుంది. ఆ వ్యక్తులే ప్రభుత్వానికి పన్ను కట్టవలసి ఉంటుంది.

**ఆదాయ, సంపదల్లో అసమానతలు :**

★ సంపద, ఆస్తుల నుండి పొందిన ఆదాయాన్ని అసంపాదిత ఆదాయం లేదా అన్‌ఎర్న్‌డ్ ఇన్‌కం అంటారు ఉదా: డివిడెండ్లు, వడ్డీ, అద్దె.

★ శ్రమ, పనిద్వారా పొందిన ఆదాయాన్ని సంపాదిత ఆదాయం అని అంటారు. (ఎర్న్‌డ్ ఇన్‌కం) ఉదా: వేతనం, జీతం.

★ ఆదాయపంపిణీలో అసమానతలను తెలియచేసే వక్రరేఖ లారంజ్ వక్రరేఖ.

# భారతదేశ ఆర్థిక వ్యవస్థలో సమస్యలు

★ ఒక దేశం అభివృద్ధి చెందిన దేశమో తక్కువ అభివృద్ధి చెందిన దేశమో తెలుసుకోవదానికి ఉపయోగించే ప్రమాణాలలో ముఖ్యమైనది. ఆ దేశ తలసరి ఆదాయం.

★ తలసరి స్థూల జాతీయోత్పత్తిని తరచుగా సాపేక్ష ఆర్థికాభివృద్ధికి సూచికగా ఉపయోగిస్తున్నారు.

★ U.N.O 144 దేశాలను నిమ్న ఆదాయదేశాలుగా వర్గీకరించింది. 1986లో ఈ దేశాల తలసరి జాతీయ ఆదాయం 350 దాలర్లకంటే తక్కువ.

★ O.E.C.D 1986లో 425 దాలర్లకంటే తక్కువ తలసరి ఆదాయం ఉన్న దేశాలను నిమ్న ఆదాయ దేశాలుగా వర్గీకరించింది.

★ 1997లో ప్రపంచబ్యాంకు నివేదిక 1995 నాటికి 765 దాలర్లకంటే తక్కువ తలసరి ఆదాయం ఉన్న దేశాలను నిమ్న ఆదాయ దేశాలుగా వర్గీకరించింది.

★ నిమ్న ఆదాయ దేశాలకు ఉదా : భారతదేశం, పాకిస్థాన్, శ్రీలంక, బ్రెజిల్, మెక్సికో ఇథోపియా, సోమాలియా.

★ 1995తో భారతదేశ తలసరి ఆదాయం 340 దాలర్లు.

★ భారత ఆర్థికవ్యవస్థను పీడిస్తున్న ముఖ్యమైన సమస్యలు. (1) పేదరికం, (2) నిరుద్యోగం.

<u>పేదరికం :</u>

★ కనీస అవసరాలు అనగా ప్రాథమిక అవసరాలు కూడా తీర్చుకోలేని స్థితిని పేదరికం అంటారు.

★ పేదరికం రెండు రకాలు. అవి. 1. సంపూర్ణ దారిద్ర్యం, 2. సాపేక్ష దారిద్ర్యం.

★ కనీస భౌతిక పరిమాణాన్ని వాటి ధరలతో గుణించగా వచ్చిన మొత్తాన్ని సంపూర్ణ దారిద్ర్యం కొలవడం జరుగుతుంది.

★ కనీస భౌతిక పరిమాణాన్ని ఆధారంగా తలసరి వ్యయాన్ని నిర్ణయిస్తారు.

★ తలసరి వ్యయాన్ని దారిద్ర్యరేఖగా నిర్ణయిస్తారు.

★ 5 నుండి 10 శాతం వరకు పై వర్గ జనాభా ఆదాయ స్థాయిలను అట్టడుగు వర్గంలోని 5 నుండి 10 శాతం వరక జనాభా ఆదాయ స్థాయిలలో పోల్చే విధానాన్ని సాపేక్ష దారిద్ర్యం సాపేక్ష దారిద్ర్యం సాపేక్ష దారిద్ర్యం స్థాయి అని చెప్పవచ్చు.

<u>పేదరిక నిర్మూలన కార్యక్రమాలు :</u>

★ జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం (NREP)

★ గ్రామీణ కార్మిక ఉపాధికల్పనా కార్యక్రమం (RLEGP)

★ జవహర్ గ్రామ సమృద్ధి యోజన (JGSY)

★ స్వర్ణజయంతి గ్రామ సమృద్ధియోజన (SGSY)

<u>నిరుద్యోగం :</u>

★ లాభదాయకమైన ఉపాధి పొందని వ్యక్తులూ, అప్పుడున్న వాస్తవ వేతనరేటుకు పని లభించని వాళ్లూ నిరుద్యోగులని నిర్వచించవచ్చు.

★ నిరుద్యోగం రెండు రకాలు. అవి 1. స్వచ్ఛంద నిరుద్యోగం, 2. అనిచ్ఛాపూర్వక నిరుద్యోగం.

★ అప్పుడున్న వేతనరేటుకు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికి వ్యక్తులకు పని లభించని స్థితి అనిచ్ఛాపూర్వక నిరుద్యోగం.

★ ధనవంతులు కావడం వల్లనో, విశ్రాంతిని కోరుకోడం వల్లనో, పెద్ద వేతనలు అందించడం వల్లనో పనిచేయడానికి ఇష్టపడని వ్యక్తుల నిరుద్యోగం స్వచ్ఛంద నిరుద్యోగం.

★ అనిచ్ఛాపూర్వక, స్వచ్ఛంద నిరుద్యోగాల మధ్య భేదాన్ని మొదట గుర్తించినవాడు జానీమోనార్డ్‌కీన్స్.

★ స్వయంచాలక పెట్టుబడి, ప్రభుత్వ వ్యయంలో పెరుగుదల ద్వారా సార్థకడిమాండ్ పెంచడంవల్ల అనిచ్ఛాపూర్వక నిరుద్యోగాన్ని అరికట్టవచ్చు.

★ భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రధానంగా ప్రచ్ఛన్న నిరుద్యోగం కనిపిస్తుంది.

★ లాభదాయకమయిన ఉపాధి కలిగిన వ్యక్తులు తమ పూర్తి శక్తి మేరకు పనిచేయని స్థితిని ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటారు.

★ ప్రచ్ఛన్న నిరుద్యోగులు ఉపాంత ఉత్పత్తి శూన్యం.

★ అనిచ్ఛాపూర్వక నిరుద్యోగంలో భాగాలు. 1. సాధారణ నిరుద్యోగం, 2. ప్రచ్ఛన్న నిరుద్యోగం.

★ ఒక వ్యక్తి తనూ, తన కుటుంబం జీవించటానికి అవసరమయినంత ఆదాయం ఇవ్వని ఉద్యోగంలో ఉండటం అల్ప ఉపాధి అంటారు.

★ వారానికి 14 గంటలకంటే తక్కువ పనిచేసే వారిని అల్పఉపాధి కలవారిగా జాతీయ నమూనా సర్వే వెల్లడించింది.

★ ఉపాధి పెంచటానికి చర్యలు :

1. గ్రామీణ పనుల కార్యక్రమం (RWP)
2. సన్నకారు రైతులు, రైతు కూలీల పథకం (MFALS)
3. చిన్నరైతుల అభివృద్ధి సంస్థలు (SFDA)

**ప్రాంతీయ అంతరాలు :**

★ మూడవ పంచవర్ష ప్రణాళికలో భారతదేశం సమతౌల్య ప్రాంతీయ అభివృద్ధిని అవలంభించింది.

★ ఆర్థికాభివృద్ధి సూచిక ఆధారంగా పంజాబు ప్రథమ స్థానం.

★ పారిశ్రామికాభివృద్ధి సూచిక ఆధారంగా మహారాష్ట్ర ప్రథమ స్థానం.

★ అన్ని సూచికలు ఆధారంగా పంజాబు ప్రథమస్థానం. ఆంధ్రప్రదేశ్ పదవస్థానం.

★ ఆంధ్రప్రదేశ్‌లో 1970లో తెలంగాణా, రాయలసీమలోని వెనుకబడిన ప్రాంతాలకోసం ప్రాంతీయ ప్రణాళిక అమలుచేశారు.

★ వ్యవసాయరంగంలో సాంకేతిక పద్ధతులలో వచ్చిన మార్పులు గోధుమ పంటకు ఎక్కువగా ఉపయోగపడింది.

**ద్రవ్యోల్బణం :**

★ స్థూల ఆర్థిక అంశాలలో ద్రవ్యోల్బణం ఒకటి.

★ ధరల సాధారణ స్థాయిలో నిరంతర పెరుగుదల, డబ్బు విలువ పతనంతో కూడిన స్థితికి ద్రవ్యోల్బణం అంటారు.

★ ద్రవ్యోల్బణం ఉన్నప్పుడు వస్తు సేవల విలువకంటే డబ్బు పరిమాణం ఎక్కువగా ఉంటుంది.

★ డబ్బు ఎంత ఎక్కువయితే అది తెచ్చే వస్తువుల సంఖ్య అంత తగ్గుతుంది.

★ ద్రవ్యోల్బణ పరిస్థితులు రెండు రకాలు. 1. డిమాండ్ పుల్, 2. కాస్ట్-పుష్

★ ప్రభుత్వం లేక ప్రైవేటు లేక రెండింటి పెట్టుబడి వ్యయం పెరగడం వల్ల మొత్తం డిమాండ్ నిరంతరాయంగా పెరిగినట్లయితే డిమాండ్‌పుల్ ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది.

★ వ్యయం పెరగటం వల్ల సాధారణ ధరలస్థాయి స్థిరంగా పెరిగినపుడు కాస్ట్‌పుష్ ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది.

★ భారతదేశానికి డిమాండ్‌పుల్ ద్రవ్యోల్బణం వర్తిస్తుంది.

★ ప్రాథమిక, ద్వితీయ రంగాల పరస్పర సంబంధాలు, వినిమయ సంబంధాలు సాధారణ ధరల స్థాయిని ఒక స్థిరమయిన పద్ధతిలో పెంచడంవల్ల ద్రవ్యోల్బణం విజృంభిస్తుంది. ఇది నిర్మాణ సంబంధమయిన ద్రవ్యోల్బణం.

★ నిర్మాణ సంబంధమయిన ద్రవ్యోల్బణం లాటిన్ అమెరికా దేశాలలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది.

**అవస్థాపన సౌకర్యాలు :**

★ మానవాభివృద్ధి సూచికను సూచించింది అమర్త్యసేన్.

★ మానవాభివృద్ధి సూచిక ఒక మిశ్రమసూచిక.

★ ప్రాథమిక విద్యలో భారతదేశం ప్రపంచంలో రెండవ స్థానంలో ఉంది.

★ "అందరికీ ఆరోగ్యం" అట్టడుగు వర్గాల వారికి ఆరోగ్యంగా మారింది.

★ విద్యుత్ ఉత్పాదన మూడు పద్ధతులలో జరుగుతుంది. జల, థర్మల్, అణు విద్యుత్.

★ గృహావసరాలు తీర్చడం కోసం ప్రస్తుతం అమలులో ఉన్నది.

(1). ఇందిరా ఆవాస్ యోజన (I.A.Y), (2). అర్బన్ బేసిక్ సర్వీస్ (U.B.S).

★ గృహ నిర్మాణం కోసం సహాయాన్ని అందించడం కోసం నేషనల్ హౌసింగ్ బ్యాంకును ఏర్పాటు చేయడం జరిగింది.

★ భారీ, మధ్య తరహా, చిన్న తరహా ప్రాజెక్టుల మధ్య దూరాన్ని తగ్గించడానికి కాలాంతరంలో కమాండ్ ఏరియా పథకాన్ని ప్రవేశపెట్టారు.

# భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిర్మాణం

★ ఆర్థిక వ్యవస్థలో మూడు రకాలైన వృత్తి రంగాలున్నాయి.

(1) ప్రథమ రంగం - వ్యవసాయ రంగం

(2) ద్వితీయ రంగం - పారిశ్రామిక రంగం

(3) తృతీయ రంగం - సేవా రంగం.

**ప్రథమ రంగం :**

★ వ్యవసాయం, మత్స్యకారవృత్తి, తోటల పెంపకం, గనుల తవ్వకం, ఆహారధాన్యాల, ముడిసరుకుల ఉత్పత్తి, ఈ రంగానికి చెందినవే.

**ద్వితీయ రంగం :**

★ పెద్ద, చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తి, కార్యకలాపాలు ద్వితీయరంగంలో ప్రధాన అంశాలు. భవన తదితర నిర్మాణాలు, మూల, వినిమయ, వస్తూత్పత్తి ఈ రంగానికి చెందినవే.

**తృతీయ రంగం :**

★ బ్యాంకింగ్, వాణిజ్యం, ప్రసర సాధనాలు, కంప్యూటర్లు, ప్రభుత్వంలోను భయట లభించే ఉపాధి అవకాశం.

★ 1993-94లో ప్రాథమిక రంగం - 64.7%

ద్వితీయ రంగం - 14.8%

తృతీయ రంగం - 20.5%

**వ్యవసాయం :**

★ కమత పరిమాణానికో, ఉత్పాదకతకూ మధ్య ఉండే సంబంధం విలోమ సంబంధం.

★ **హరిత విప్లవంలో అంశాలు :**

1. అధిక దిగుబడి విత్తనాల వినియోగం (HYV)
2. సస్య రక్షణలో ఎరువులు, పురుగుల మందుల ఉపయోగం.
3. మెరుగైన జలవనరుల నిర్వహణ.

★ హరిత విప్లవం వల్ల ఉత్పాదకత పెరుగుదల కొన్ని ప్రాంతాలకే పరిమితమై పోవడం వల్ల తీవ్రమైన ప్రాంతీయ అసమానతలు రేకెత్తాయి.

★ హరిత విప్లవం అనగా సాంకేతిక పద్ధతులు, మెరుగైన జలనిర్వహణ పద్ధతులు వల్ల ఉత్పాదకత పెరగడం.

**పరిశ్రమలు :**

| యాజమాన్య విధానం | పెట్టుబడి పరిమాణం | ఉత్పాదక పరిమాణం |
|---|---|---|
| 1. ప్రభుత్వ రంగం | 1. భారీతరహా రంగం | 1. మౌళిక పరిశ్రమలు |
| 2. ప్రైవేటు రంగం | 2. చిన్నతరహా రంగం | 2. ఉత్పాదక వస్తు పరిశ్రమ |
| 3. విదేశీ రంగం | 3. అల్పతరహా రంగం | 3. మధ్యతరహా వస్తు పరిశ్రమలు |
| | | 4. వినియోగదారుల వస్తు పరిశ్రమలు |

★ FERA విదేశీమారక క్రమబద్దీకరణ చట్టం.

★ FERA 1970 ప్రకారం మొత్తం ఈక్విటీలలో 40%పైగా ఈక్విటీలు విదేశీయులవి అయినట్లయితే ఆ సంస్థను విదేశీ రంగానికి చెందినదిగా భావిస్తారు.

★ చిన్నతరహా పరపతికన్నా అధిక మూలధనం పెట్టుబడి కలవాటిని పెద్దతరహా పరిశ్రమలంటారు.

★ 35 లక్షల రూపాయల పెట్టుబడికి మించని మూలధనం పెట్టుబడిగా గల పరిశ్రమలు చిన్నతరహావి.

★ అయిదు లక్షల రూపాయలను మించి, పెట్టుబడి మూలధనంలేని పరిశ్రమలు అల్పతరహా పరిశ్రమలు.

★ వ్యవసాయ వ్యతిరేఖ ప్రభావాలను సరిచేసే యత్నంగా 1967-68 నుంచి 1978-79 వరకు హరితవిప్లవంగా ప్రకటించాలి.

★ **మౌళిక పరిశ్రమలు :**

★ వ్యవసాయానికి పరిశ్రమలకు అవసరమైన ఉత్పాదకాలను మౌళిక పరిశ్రమలు అంటారు.
ఉదా : ఉక్కు, బొగ్గు, రసాయనాలు, సిమెంటు, అల్యూమినియం, ఎరువులు విద్యుచ్ఛక్తి.

★ **ఉత్పాదక పరిశ్రమలు :**

★ ఉత్పాదక వస్తు పరిశ్రమలు వ్యవసాయ పరిశ్రమలకు కావలసిన యంత్ర పరికరాలందిస్తాయి.
ఉదా : యంత్ర సాధనాలు, ఇంజనీరింగ్ వస్తువులు, విద్యుదుపకరణాలు, ఆటో మొబైల్స్.

★ **మధ్యతరహా వస్తు పరిశ్రమలు :**

★ ఉత్పత్తి ప్రక్రియలో ఉపయోగించే వస్తువులను తయారుచేస్తాయి. ఇవి వస్తువుల ఉత్పత్తికి తప్ప తుది వినియోగానికి పనికి వచ్చేవికావు.
ఉదా : పెట్రోలియం ఉత్పత్తులు, టైర్ పరిశ్రమలు, ప్లాస్టిక్‌లు ప్లాస్టిక్‌పై ఆధారపడ్డ పరిశ్రమలు.

★ **వినియోగదారుని వస్తువుల పరిశ్రమలు :**

★ పేపరు ఉత్పత్తులు, సౌందర్య పోషకసాధనాలు, సైకిళ్ళు, టీవీలు, టేప్‌రికార్డులు.

## సేవారంగం :

★ రవాణా, సమాచార ప్రసారం, ఆర్థిక సంస్థలు, బ్యాకింగ్, భీమా పరిపాలన ఈ రంగానికి చెందుతాయి.

★ తంతి – తపాలా శాఖా, టెలికమ్యూనికేషన్లు, రేడియో, దూరదర్శన్, ఇతర సమాచార వ్యవస్థలు, సమాచార ప్రసార రంగానికి చెందినవి.

★ 8వ పంచవర్ష ప్రణాళిక కాలంలో టెలికమ్యూనికేషన్ రంగానికి 25వేల కోట్ల రూపాయల పరివ్యాయం కేటాయించింది. అప్పటి ప్రభుత్వం.

★ దేశంలో రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక్కటి ద్రవ్యాధికారం గల కేంద్రబ్యాంకు.

★ దేశంలో ద్రవ్య సరఫరా, క్రెడిట్ ఈ రిజర్వు బ్యాంకు ఆధీనంలో ఉంటాయి.

★ రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా (R.B.I) చట్టం 1934లోని రెండోషెడ్యూల్‌లోని నిబంధనలను అన్ని బ్యాంకులు పాటిస్తాయి.

# ప్రణాళికలు విజయాలు, అపజయాలు

★ ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధికి అంకురార్పణ 1951 సం॥లో జరిగింది.
★ ప్రథమ పంచవర్ష ప్రణాళిక అమలు 1951.
★ మొదటి పారిశ్రామిక తీర్మాణం 1948.
★ ప్లానింగ్ కమీషన్ ఏర్పాటు 1950 మార్చి.
★ ప్రణాళికలుకు మూలం - సమసమాజ స్థాపన.
★ ప్రథమ పంచవర్ష ప్రణాళిక - వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం.
★ రెండో పంచవర్ష ప్రణాళిక - భారీ పరిశ్రమలుకు ప్రాధాన్యం
★ నాలుగో పంచవర్ష ప్రణాళిక - స్వయం సమృద్ధి.
★ వార్షిక ప్రణాళికలు - 1966-67, 1967-68, 1968-69.
★ మూడో పంచవర్ష ప్రణాళిక కాలంలో 'గరీబీ హఠావో' అన్న నినాదం ఏర్పడింది. (పేదరిక నిర్మూలనకు ప్రాధాన్యం).
★ ఐదవ పంచవర్ష ప్రణాళికను 1978లో జనతా ప్రభుత్వం నిలుపుచేసింది.
★ ఆరో పంచవర్ష ప్రణాళికను రెండుసార్లు ప్రవేశపెట్టారు. అనగా 1978-83, 1980-85.
★ అయిదో పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలే ఆరవ పంచవర్ష ప్రణాళికలో ఉద్దేశింపబడ్డాయి.
★ అయిదో పంచవర్ష ప్రణాళిక లక్ష్యం పేదరిక నిర్మూలన, స్వయం సంవృత్తి సాధన.
★ 1990-91, 1991-92 లలో వార్షిక ప్రణాళికలు అమలైనాయి. కారణం కేంద్రంలో తరచూ ప్రభుత్వాలు మారడం.

ప్రస్తుతం అమలులో ఉన్న ప్రణాళిక 9వ పంచవర్ష ప్రణాళిక.

ఇప్పటివరకు పూర్తి అయిన ప్రణాళికలు - 10

ప్రణాళిక ప్రారంభకాలం నుంచి ఇప్పటి వరకు వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇచ్చారు.

ప్రణాళిక సంఘం చైర్మన్ - ప్రధాన మంత్రి.

| ప్రణాళిక | ప్రణాళిక కాలం |
|---|---|
| I | 1951-1956 |
| II | 1956-1961 |
| III | 1961-1966 |
| IV | 1969-1974 |
| V | 1974-1979 |
| VI | 1980-1985 |
| VII | 1985-1990 |
| VIII | 1992-1997 |
| IX | 1997-2002 |
| X | 2002-2007 |
| XI | 2007-2012 |

# 37. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ

**రాష్ట్ర అవతరణ నాటి ఆర్థిక లక్షణాలు :-**

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణ నవంబర్, 01, 1956
- 1955-56 లో రాష్ట్ర నికర ఆదాయం - 584 కోట్లు
- 1955-56 నాటి జనాభా - 3.36 కోట్లు
- రాష్ట్ర తలసరి ఆదాయం - 174 రూ॥లు (ఇండియా - 236 రూ॥లు)
- దేశ తలసరి ఆదాయంలో రాష్ట్ర తలసరి ఆదాయం 74 శాతం మాత్రమే ఉంది.
- రాష్ట్రం వెనుకబడి ఉంవడటానికి సరియైన సూచీ - తక్కువ తలసరి ఆదాయం.

**ఆర్థిక వ్యవస్థలో 3 రంగాలు :-**

**1. ప్రాథమిక రంగం :-**

- వ్యవసాయం, పశుపోషణ, అటవీ సంపద, మత్స్య పరిశ్రమ, గనుల త్రవ్వకం (క్వారీయింగ్) ప్రాథమిక రంగమునకు సంబంధించినవి.
- దీని ద్వారా 1955-56 లో రాష్ట్రానికి వచ్చిన ఆదాయం - 64.5%
- ప్రాథమిక రంగంలోని కార్యకలాపాలయందు వ్యవసాయం ప్రముఖమైనది.
- రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణం - 269.85 ల॥హె॥
- రాష్ట్ర స్థూల సాగుభూమి - 123.0 ల॥హె॥
- తలసరి సాగుభూమి - 0.48 హె॥
- తలసరి నికర సాగుభూమి - 0.34 హె॥
- ఆహార పంటల భూమి శాతం - 77%
- ఆహారేతర పంటల భూమి శాతం - 23 శాతం

**2. ద్వితీయ రంగం/పారిశ్రామిక రంగం :-**

- ద్వితీయ రంగంలో పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి, గ్యాస్, నీటి సరఫరా, నిర్మాణాలు ముఖ్యమైనవి
- 1955-56 నాటికి రాష్ట్రమందు ఉన్న పరిశ్రమలన్ని పురాతనమైనవి. ఇందులో అధిక భాగం వినియోగ వస్తు పరిశ్రమలే
- 1955-56 నాటికి సిమెంటు, జనపనార ఉత్పత్తులు తప్ప మిగిలినవి అన్ని దాదాపు వినియోగ వస్తు పరిశ్రమలే
- ఈ రంగం ద్వారా 1955-56 లో రాష్ట్రానికి వచ్చిన ఆదాయం - 9 %
- 1955-56 సం॥లో మన రాష్ట్రమందు విద్యుచ్ఛక్తి

  1. ఆవిరిశక్తి ద్వారా (థర్మల్ - బొగ్గు) - 74%

  2. జలవనరుల ద్వారా (థర్మల్ - బొగ్గు) - 26% విద్యుచ్ఛక్తి ఉత్పత్తి జరిగింది.
- విద్యుత్ వినియోగం

1. పారిశ్రామిక, వాణిజ్య వినియోగాలకు - 65%

2. గృహాలకు, నీటిపారుదలకు, వీధిదీపాలకు - 35% వినియోగించడం జరిగింది.

- 1955-56 సం॥లో విద్యుదీకరణ జరిగిన పట్టణాల మరియు గ్రామాల సంఖ్య - 637 మాత్రమే

**3. సేవారంగం :-**

- తృతీయరంగంలో రైల్వేలు, తంతితపాల, గోదాములు, వార్తా సంబంధాలు, వ్యాపారం, హొటళ్ళు, బ్యాంకులు, భీమా, వ్యాపార సేవలు, ప్రభుత్వపాలనా, విద్య, ఆరోగ్యం లాంటి సేవలు ప్రముఖమైనవి.
- 1955-56 లో సేవల విలువ - 246 కోట్లు (26.5%)
- 1955-56 లో 1. ప్రాథమిక రంగం - 64.5%

  2. పారిశ్రామిక రంగం - 9.0%

  3. సేవారంగం - 26.5%

  మొత్తం - 100.0%
- ఆంధ్రప్రదేశ్‌లో 1951-3.11 కోట్ల జనాభా ఉండగా

  1991 - 6.65 కోట్లు

  2001 - 7.57 కోట్లు

  2011 - 8.64 కోట్లు
- ఆంధ్రప్రదేశ్‌లో 2001 నాటికీ జనసాంద్రత - 275 (2011 లో 308)
- 2001 నాటికి గ్రామీణ - పట్టణ జనాభా - 72.92 - 27.08
- 2001 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో స్త్రీ, పురుష నిష్పత్తి - 978 (2011 లో 992)
- 2001 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యత - 61.11% (2011 లో 67.66%)
- 1999 లో ఆంధ్రప్రదేశ్‌లో శిశుమరణాల రేటు - 66 (ఇండియాలో 70)

**ఆంధ్రప్రదేశ్‌లో సహజ వనరులు**

- నేల, నీరు, అడవులు, ఖనిజ సంపద ప్రకృతి ప్రసాదించినవి. ఇవి మానవ కల్పితాలు కావు. సౌలభ్యం కోసం ప్రకృతి వనరులన్నింటిన 'భూమి' అని అంటారు
- భారత్ వైశాల్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైశాల్యం - 8.4% గా ఉంది ( 4వ స్థానం)
- జనాభాలో ఆంధ్రప్రదేశ్ జనాభా - 7.37% గా ఉంది (5వ స్థానం)

**1. భూమి వినియోగం :-**

- దేశ విస్తీర్ణంలో 1/3 వ వంతు భూమి అడవుల కింద వుంచవలసిన అవసరం వుంది.
- ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ విస్తీర్ణం - 275 ల॥హె॥
- ఆంధ్రప్రదేశ్‌లో 1955-56 లో అడవులు - 21.0% ఉండగా ( 56.62 ల॥హె॥)

  2000-01 లో అడవులు - 22.6% ఉంది. (61.9 ల॥హె॥)
- ఆంధ్రప్రదేశ్‌లో 1955-56 లో నికర సాగుభూమి - 41.8% (112.90 ల॥హె॥)

  2001-01 లో నికర సాగుభూమి - 40.9% (112.20 ల॥హె॥)

**2. జల వనరులు వినియోగం :-**

- ఆంధ్రప్రదేశ్ సముద్రతీరం - 972 కి.మీ ( రెండవ స్థానం ఇండియాలో మొదటిస్థానం - గుజరాత్)
- ఆంధ్రప్రదేశ్‌లో సముద్ర జలాల నుండి ఉప్పును శ్రీకాకుళం, విశాఖపట్నం, కాకినాడ, ఉప్పాడ, చినగంజాం మరియు పలుచోట్ల తయారు చేస్తారు.
- విశాఖపట్టణం నందు సహజ ఓడరేవు కలదు.
- రాష్ట్రంలో గోదావరి, కృష్ణా, పెన్నా వంటి 37 చిన్న నదులు ప్రవహిస్తున్నాయి.
- దేశంలోని నదీజలాలలో 15% మన రాష్ట్రంలోనే ప్రవహిస్తున్నాయి.
- రాష్ట్రంలో 2 ప్రధాన సరస్సులున్నాయి అవి.

  1. పులికాట్ సరస్సు - ఉప్పునీటిది - దీని విస్తీర్ణం - 460 చ.కి.మీ
  2. కొల్లేరు సరస్సు - మంచి నీటిది - దీని విస్తీర్ణం - 250 చ.కి.మీ
- ఆంధ్రప్రదేశ్‌లో భూ ఉపరితల జలమార్గాలైన కాలువలు (36.1%), చెరువులు (16.2%) ద్వారా 52% నీటి పారుదుల జరుగుతున్నది.
- భూ గర్భ జలమార్గాలైన గొట్టపు బావులు (23.6%), ఇతర బావులు (19.7%) ద్వారా 44% నీటి పారుదల జరుగుతున్నది.
- మిగిలిన 4% నీటిపారుదల వాగులు, ఏరుల ద్వారా జరుగుతున్నది.
- ఆంధ్రప్రదేశ్‌లో నీటిపారుదల విస్తీర్ణం 1955-56 లో 26 శాతం ఉన్నది

  2000-01 లో 36 శాతానికి పెరిగింది

**3. అటవీ సంపద :-**

- ఆంధ్రప్రదేశ్‌లో అడవులు 63,810 చ.కి.మీ వ్యాపించి ఉన్నాయి.
- ఈ వైశాల్యం రాష్ట్ర వైశాల్యంలో 23 శాతం (భారత్‌లో కూడా 23 శాతమే)
- అడవులు గాలి వేగాన్ని, నీటి ప్రవాహవేగాన్ని తగ్గించి భూసారం కొట్టుకొని పోకుండా చేస్తాయి.
- ఏజెన్సీ ప్రాంతాలందు చింతపండు, తేనే, మైనం, బంక, సారపప్పు, ఉసిరికాయులు, కరక్కాయలు, సీకాయ, బీడి ఆకులు మొ॥ అటవీ ఉత్పత్తులు లభ్యమవుతున్నాయి.
- అటవీ ఉత్పత్తులు పెంపుదల కోసం 1974 జూన్‌లో "ఆంధ్రప్రదేశ్ అడవుల అభివృద్ధి సంస్థ" స్థాపితమైంది
- సుమారు 95% వరకు అడవులు ప్రభుత్వ స్వాధీనంలో ఉన్నాయి.
- ఆంధ్రప్రదేశ్‌లో అటవీ ఉత్పత్తుల ద్వారా సాలీనా దాదాపు 85 కోట్ల రూ॥లు వస్తుంది
- 1976 లో "సామాజిక అడవుల పెంపక పథకం" ప్రవేశపెట్టబడింది.
- నీలగిరి తైలం చెట్ల పెంపకం నీటిమట్టాన్ని తగ్గిస్తుంది. నీటి కొరత ఏర్పడుతుంది.

**4. ఖనిజ సంపద :-**

- ఖనిజ సంపద ఒకసారి వినియోగిస్తే అది అంతరించిపోతుంది.
- ఈ మధ్యనే కృష్ణా-గోదావరి డెల్టాలలో చమురు మరియు సహజవాయువు నిల్వలు

కనుగొనబడినవి.

1. బొగ్గు :- బీహార్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ తరువాత అధిక బొగ్గు నిల్వలున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. బొగ్గును 'నల్లబంగారం' అంటారు.

- ఆంధ్రప్రదేశ్‌లో 1080 కోట్ల టన్నుల బొగ్గు నిల్వలున్నాయి.
- సింగరేణిలో సాలుసరి ఉత్పత్తి సుమారు కోటి టన్నులు
- ఖమ్మం, ఆదిలాబాద, కరీంనగర్ జిల్లాలలో బొగ్గు నిల్వలు విస్తారంగా ఉన్నాయి.

2. రాతినార :- ఇది సిమెంటు వస్తువుల తయారీకి ఉపయోగపడుతుంది.

- ఆంధ్రప్రదేశ్‌లో రాతినార నిల్వలు సుమారు 2.5 కోట్ల టన్నులు. సాలుసరి ఉత్పత్తి 900 టన్నులు
- కడప, కర్నూలు, అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఈ నిల్వలు అధికం.

3. ముగ్గురాయి :- (బైరైటీస్)

- దేశం మొత్తంలో మన రాష్ట్రమందు గల ముగ్గురాయి నిల్వల శాతం 98.
- ప్రపంచంలోనే ఈ నిల్వల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రధమస్థానం ఉంది.
- దీని సాలుసరి ఉత్పత్తి సుమారు 8.33 ల॥ టన్నులు
- కడప, కర్నూలు, అనంతపురం, మహబూబ్‌నగర్ లలో ఈ నిల్వలు ఉన్నాయి

4. సున్నపురాయి :-

- దేశ నిల్వలలో 15% నిల్వలు మన రాష్ట్రంలోనే ఉన్నాయి.
- మన రాష్ట్రంలో 200 కోట్ల టన్నుల సున్నపురాయి నిల్వలున్నాయి
- దీని సాలుసరి ఉత్పత్తి - 21 వేల టన్నులు
- ఆదిలాబాద్, రంగారెడ్డి, కర్నూలు, కడప, గుంటూరు, కృష్ణ, అనంతపురం జిల్లాల యందు ఈ రాయి నిల్వలున్నాయి. ఈ ఉత్పత్తిలో 'కడప' జిల్లా ప్రధమస్థానం

5. అభ్రకం :- (మైకా)

- భారత్ అభ్రకం నిల్వల్లో దాదాపు 34% మన రాష్ట్రంలోనే ఉన్నాయి.
- నెల్లూరు జిల్లాలో దీని నిల్వలు అధికం
- విశాఖ, కృష్ణ, ప.గోదావరి, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో కూడా అభ్రకం నిల్వలున్నాయి.
- దీని సాలుసరి ఉత్పత్తి - 800 టన్నులు
- దీనిని ప్లాస్టిక్ మరియు ఎలక్ట్రికల్ సామన్ల తయారీకి ఉపయోగిస్తారు.

6. మాంగనీసు :-

- ఇనుము, మాంగనీసు, సున్నపురాయి కలిపి ఉక్కును తయారు చేస్తారు.
- మన రాష్ట్రంలో సుమారు 23 కోట్ల టన్నులు నిల్వలున్నాయి.
- ఇది శ్రీకాకుళం మరియు ప్రకాశం జిల్లాల యందు అధికం.

7. పగులురాయి :- (క్వార్ట్జ్)

- పగులురాయి నిక్షేపాలు మన రాష్ట్రంలో సుమారు 65 వేల టన్నులు

- దేశ నిల్వలలో రాష్ట్రంలో 38% నిల్వలున్నాయి.
- ఇది ఎక్కువగా తెలంగాణ జిల్లాలయందు లభ్యమవుతుంది.

**ఇతర శ్రేష్ఠమైన రాళ్ళు :-**

- కడప, కర్నూలు ప్రాంతాలలో నేల పరుపుకు ఉపయోగించే నాపరాళ్ళు ఉన్నాయి
- కర్నూలు జిల్లాలోని 'బేతంచెర్ల' నాపరాళ్ళకు ప్రసిద్ధి
- ఉత్తరాంధ్రలో 'ఖోండాలైట్' తరహాకు చెందిన శ్రేష్ఠమైన రాళ్ళు దొరుకుతాయి.
- చిత్తూరు జిల్లా కుప్పంలో గల గ్రానైటు రాళ్ళు ప్రసిద్ధి చెందాయి.
- ఖమ్మం మరియు గుంటూరు జిల్లాల యందు చలవరాతి నిల్వలున్నాయి.
- పలకరాయి నిధులు ప్రకాశం జిల్లా మార్కాపురం, పొదిలి ప్రాంతాలందు విరివిగా ఉన్నాయి.

**ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమైన సంక్షేమ పథకాలు :-**

1. సబ్సిడీ బియ్యం పథకం:- పేదవారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్.టి రామారావు నాయకత్వంలోని ప్రభుత్వం ఈ పథకాన్ని 1983 లో ప్రవేశపెట్టింది. ఇందుకు గానూ 2001-02 లో 600 కోట్ల రూ॥లు ఖర్చయింది.

2. ఇండ్ల స్థలాల పంపిణీ :- ఇండ్ల స్థలాల పంపిణీ వల్ల లాభం పొందిన బలహీన వర్గాల వారి సంఖ్య 1980-81 లో 1.6 ల॥లు ఉండగా, 2000-01 నాటికి వారి సంఖ్య 10.4 లక్షలు అయింది.

3. మద్యపాన నిషేధం :- 1993 సారాయి ఉత్పత్తిని, వినియోగాన్ని రాష్ట్రంలో నిషేధించారు. తద్వారా ప్రభుత్వానికి సాలుసరి సుమారు 620 కోట్ల రూ॥ ఆదాయం తగ్గింది.

4. పాఠ్యగ్రంథాల వితరణ :- పాఠశాలల్లో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న వారికి ప్రభుత్వం ఉచితంగా సప్లయ్ చేయుచున్నది.

## 38. మార్కెట్స్

**ధర** :- ద్రవ్యం రూపంలో వ్యక్తపరచబడిన విలువను ధర అంటారు. ఒక వస్తువు ఏ రేటులో మార్పిడి చేయబడుతుందో ధర తెలియజేస్తుంది. ఉదా: ఒక పెన్ను పది రూపాయలకు మార్పిడి చేయబడితే పెన్నుధర పదిరూపాయలు అవుతుంది.

**కోరికలు** :- ఆర్థిక కార్యకలాపాలకు మానవుల కోరికలే మూలం. అవి మానవుని ఆర్థిక సామాజిక స్థితిపై ఆధారపడి ఉంటాయి.

**మాధ్యమిక వస్తువులు** :-

★ ఉత్పత్తి ప్రక్రియలో తోడ్పడుతూ, పాక్షికంగా పూర్తికావలసిన వస్తువులను మాధ్యమిక వస్తువులు అంటారు.ఉదా:- సిమెంట్, ఇటుకలు, స్టీలు మొదలైనవి నిర్మాణరంగంలోని మధ్యంతర వస్తువులు.

★ ఉత్పత్తి ప్రక్రియలో అసంపూర్తిగా ఉన్న ఇంకా పూర్తికాని వస్తువులను మాధ్యమిక వస్తువులు అంటారు.

**సంపద** :- ఒక రూపంలో ఆదాయాన్ని ఆర్జించకలిగి, వ్యక్తులు లేదా సంస్థల ఆదీనంలో ఉన్న ఆస్తుల నిల్వలను సంపద అంటారు. సంపదను వివిధరూపాలలో కలిగి ఉండవచ్చు. వీటిలో ద్రవ్యాల, షేర్లు, భూములు మొదలైనవి. సంపద లక్షణాలు ఈ క్రింది విధంగా పేర్కొన్నవచ్చు.

1. ప్రయోజనం  2. కొరత  3. వినిమయ విలువ

4. బదిలీ సౌలభ్యం

★ భౌతిక రూపంలో ఉన్న స్పృశించదగింది. వస్త్రాలు, ఫ్యాక్టరీలు, ఇండ్లు మొదలైనవి, భౌతిక ఆస్తులు, మానవవనరు స్పృశించలేని సంపద. సంపదను వ్యక్తిగత సంపద, సామాజిక సంపద, సహజ సంపద, అంతర్జాతీయ సంపద వర్గీకరించవచ్చు.

**ఆదాయం** :- ఆదాయం సంపద నుంచి వచ్చే ప్రవాహం. సంపద ఒక నిల్వ. ప్రతి ఆర్థికవ్యవస్థలో కుటుంబాల నుంచి ఆదాయం సంస్థలకు, సంస్థల నుంచి కుటుంబాలకు ప్రవహిస్తుంది. ఆ విధంగా కారకం మార్కెట్, వస్తువు మార్కెట్ సన్నిహి సంస్థల నుంచి కుటుంబాలకు ప్రవహిస్తుందని అర్థమవుతుంది. దీనిని, ఈ కింది పటం ద్వారా వివరించవచ్చు.

**స్థలానుసారం మార్కెట్లు** :- స్థలం ఆధారంగా మార్కెట్‌ను స్థానిక, జాతీయ అంతర్జాతీయ మార్కెట్లుగా వర్గీకరించాం. ఇది ఒక వస్తువు పరిమాణం లేదా ఎంత వరకు మార్కెట్ ఉందో తెలియచేస్తుంది.

★ ఒక వస్తువుకుండే మార్కెట్ విస్తీర్ణం, దానికుండే డిమాండ్, రవాణా సౌకర్యాలు, వస్తువు మన్నికపై ఆధారపడి ఉంటుంది.

**స్థానిక మార్కెట్ (Local Market)** :- ఒక వస్తువు అమ్మకాలు అది ఉత్పత్తి అయిన ప్రాంతంలోనే జరిగితే దానిని స్థానిక మార్కెట్ అంటాం. కూరగాయలు, పూలు, పండ్లు మొదలగు నశ్వర వస్తువులు ఒక ప్రాంతంలో ఉత్పత్తి చేసి, మార్కెట్ చేయడం జరుగుతుంది.

**జాతీయ మార్కెట్ (National Market)** :- ఒక వస్తువుకు దేశంలోని అన్ని ప్రాంతాలలో డిమాండ్, సప్లయ్ ఉన్నట్లయితే అది జాతీయ మార్కెట్‌గా పిలువబడుతుంది. ఉదా:- గోధుమ, బియ్యం, పత్తి మొదలైనవి.

**అంతర్జాతీయ మార్కెట్ (International Market)** :- ప్రపంచంలోని వివిధ దేశాలలో ఒక వస్తువును కొనడం, అమ్మడం జరిగితే అది అంతర్జాతీయ మార్కెట్‌గా పిలువబడుతుంది. ఉదా:- బంగారం, వెండి, పెట్రోల్ మొదలైనవి.

**పోటీ ఆధార మార్కెట్లు**:- పోటీ స్వభావం ఆధారంగా మార్కెట్లు సంపూర్ణపోటీ, అసంపూర్ణపోటీ మార్కెట్లుగా వర్గీకరింపబడ్డాయి.

**సంపూర్ణపోటీ (Perfect Competition)**:- అత్యధిక సంఖ్యలో కొనుగోలుదార్లు, అమ్మకందార్లు ఉండేదే సంపూర్ణ పోటీ మార్కెట్.కృత్రిమ అడ్డంకులు లేకుండా అందరూ సజాతీయ వస్తువునే కొనడం, అమ్మడం జరుగుతుంది.

**అసంపూర్ణపోటీ (Impefect Competition)** :- కొనుగోలుదార్ల మధ్యకాని, అమ్మకందార్లమధ్యకాని సంపూర్ణపోటీ లేనటువంటి దానిని అసంపూర్ణపోటీ అంటారు. అందువల్ల వస్తువుకు వేరువేరు ధరలుంటాయి. అసంపూర్ణపోటీ మార్కెట్‌ను ఏకస్వామ్యం, ఏకస్వామ్యపోటీ, పరిమితస్వామ్యం, ద్విదాధిపత్యం మార్కెట్లుగా విభజించడం జరిగింది.

**సంపూర్ణ పోటీ** :- కింది లక్షణాలున్న మార్కెట్‌ను సంపూర్ణపోటీ అంటాం.

**O** :-

**ప్రయోజనం రకాలు** :- ప్రయోజనాన్ని నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చు.

1. (ఆకార) స్వరూప ప్రయోజనం :- ఒకానొక రూపంలో ఉన్నప్పుడు మాత్రమే వ్యక్తి తృప్తిని తీర్చగలిగితే దానిని స్వరూప ప్రయోజనం లేదా ఆకారం ప్రయోజనం అంటారు. ఉదా:- రొయ్యను కుర్చీ లేదా బల్లగా మార్చటం.

2. స్థానప్రయోజనం : స్థానాన్ని మార్చడం ద్వారా ప్రయోజనం కలిగితే దానిని స్థాన ప్రయోజనం అంటారు. ఉదా:- కూరగాయలు పొలంలో ఉంటే ప్రయోజనంలేదు. మార్కెట్‌కు తీసుకొనివస్తేనే దానికి ప్రయోజనం ఉంటుంది.

3. కాలప్రయోజనం : కాలాన్నిబట్టి కొన్ని వస్తువులకు ప్రయోజనం ఏర్పడుతుంది. వ్యాపారస్తులు వస్తువులను నిల్వ ఉంచి ఎక్కువ డిమాండ్ ఉన్నకాలంలో అమ్ముతారు. ఉదా: చలికాలంలో కాఫీ, టీలు, వేసవికాలంలో శీతల పానీయాలు.

4. సేవా ప్రయోజనం : సేవలు కూడా మానవుని కోరికలనుతీర్చగలిగి ఉంటాయి. ఉదా: ఉపాధ్యాయులు, విద్యార్థుల భవిష్యత్తుకోసం అందించే సేవలు.

**విలువ**:- ఒక వస్తువు వినిమయం ద్వారా వేరొక వస్తువుపై ఆదిపత్యం కలిగి ఉంటే ఆ వస్తువుకు విలువ ఉందని అంటారు. అర్థశాస్త్రంలో విలువను రెండు రకాలుగా వర్గీకరించారు.

1. ఉపయోగితా విలువ 2. వినిమయ విలువ

**ఉపయోగితా విలువ** :- మానవుని కోరికలను తీర్చగలిగే శక్తిని ఉపయోగితా విలువ అంటారు. ఉచిత వస్తువులకు ఉపయోగితా విలువ ఉంటుంది. కాని వినిమయ విలువ ఉండదు. ఉదా: నీటికి ఉపయోగితా మూల్యం ఉంటుంది. వినిమయ విలువ లేదు.

**వినిమయ విలువ** :- ఒక వస్తువు వేరొక వస్తువుకు ఎంత పరిమాణంలో పొందగలుగుతుందో తెలియజేస్తుంది. అన్ని ఆర్థిక వస్తువులకు వినిమయ విలువ ఉంటుంది. ఉదా: పెన్ను ఒక పుస్తకానికి మార్పిడి చేయవచ్చు.